Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
18-2-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 96

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## టోటలైజర్ విధానం తేవాలి

- బూత్‌ల వారీ ఓటింగ్ సరళిని బయటపెట్టరాదు
- ఎన్నారైలకు స్థానికంగానే ఓటేసే విధానం రావాలి
- ఎన్నికల ఫలితాలను జీర్ణించుకోలేక ఈసీపై ఆరోపణలు అన్యాయం
- నేడు పదవీ విరమణ చేస్తున్న సీఈసీ రాజీవ్‌కుమార్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: ఓటరు గోప్యతను కాపాడేందుకు టోటలైజర్ విధానాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని పదవీ విరమణ చేస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) రాజీవ్ కుమార్ చెప్పారు. దీనివల్ల, బూత్‌ల వారీ ఓటింగ్ సరళిని బయటకు తెలియదని చెప్పారు. ప్రవాస భారతీయులు స్థానికంగానే ఓటు హక్కు వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో కమిషన్‌పై తప్పుదోవ పట్టించే ఆరోపణల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ నెల 18వ తేదీన పదవీ విరమణ చేయనున్న సీఈసీ రాజీవ్ కుమార్ సోమవారం జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో మాట్లాడారు. 'ప్రస్తుతం ప్రతి ఈవీఎం నుంచి పోలైన ఓట్లను సేకరిస్తున్నాం. ఇందులో ఒక్కో అభ్యర్థికీ పడిన ఓట్లను కలిపి ఫలితాలను ప్రకటిస్తున్నాం. ఇందులో లోపమేమంటే..ఏ ప్రాంతం నుంచి తమకు ఎన్ని ఓట్లు పడ్డాయనే వివరాలు అభ్యర్థులకు తెలిసిపోతాయి. ఎన్నికల అనంతర హింసకు ఇదే కారణంగా మారుతోంది. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఓటర్లను వేధించడం, అభివృద్ధి కార్యక్రమాల నుంచి వారిని దూరంగా పెట్టడం వంటి చర్యలకు దిగుతున్నారు' అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

2లో





## తెలంగాణ జాతికి కేసీఆర్ హీరో

- ఆయన కొడుకుగా పుట్టడం నా పూర్వజన్మ సుకృతం... గుండెబలం, జనబలంతో తెలంగాణను సాకారం చేశారు
- కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని జనం కోరుకుంటున్నారు హ్యాపీ బర్త్‌డే డాడీ: ఎమ్మెల్సీ కవిత
- నాకు ఎనలేని మమకారం పంచిన మేనమామ : హరీశ్‌రావు

2లో

## కూటమికి కళ్లెం వేయండి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నికి వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు
- ప్రజాస్వామ్యానికి ప్రాణం పోయండి
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వైఎస్సార్‌సీపీ వినతి





2లో

## బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్.. చికెన్ సేల్స్ ఢమాల్

- ఇబ్బందుల్లో సెంటర్ నిర్వాహకులు
- అమ్మకాలు తగ్గినా తగ్గని ధర
- తినేందుకు ముందుకు రాని ప్రజలు
- ఆదివారమైనా చికెన్‌కు దూరందూరం

# అర్హులందరికీ కార్డులు ఇవ్వాల్సిందే

- వెంటనే కొత్త రేషన్‌కార్డులు: సీఎం రేవంత్
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
- దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగంగా పూర్తి చేయండి
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేనిచోట వెంటనే మొదలుపెట్టండి
- మిగతా చోట్ల కోడ్ ముగియగానే కొత్త కార్డులు ఇవ్వాలని సూచన
- కొత్త రేషన్‌కార్డుల కోసం రూపొందించిన డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి



2లో

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోలేని జిల్లాలో వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో పౌరసరఫరాల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ, కొత్త కార్డుల జారీపై అధికారులతో చర్చించారు. అలాగే.. ప్రభుత్వం జారీ చేయనున్న కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పలు డిజైన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే.. వచ్చే ఉగాది నుంచి రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకసారి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీమళ్లీ దరఖాస్తు చేసుకోవద్దని.. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జనవరి 26న కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను తెలంగాణ ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే.

2లో



## ఢిల్లీని కుదిపేసిన భూకంపం

- నష్ట సమాచారం లేదన్న అధికారులు
- ప్రజలు ఆందోళన చెందవద్దన్న మోదీ

2లో



## జీబీఎస్ వ్యాధిపై ఆందోళన అవసరం లేదు

- అందుబాటులో వ్యాధికి అవసరమైన ఔషధాలు
- ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

## తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్

- చంద్రబాబు సహా మహారాష్ట్ర, గోవా సిఎంల హాజరు
- మూడు రోజులపాటు జరిగనున్న కార్యక్రమం

తిరుపతి(క్రైమ్ మిర్రర్): ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.



2లో




# ఢిల్లీని కుదిపేసిన భూకంపం

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ, చుట్టుపక్కల ప్రాంతాలతోపాటు బిహార్‌లోని సివాన్‌లో సోమవారం ఉదయం భూమి తీవ్రంగా కంపించింది. రిక్టర్ స్కేలుపై ప్రకంపనల తీవ్రత 4.0గా నమోదైంది. ప్రకంపనల కేంద్రం ఎర్రకోటకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధౌలా కువాన్‌లోని ఝీల్ పార్క్ ఏరియాలో ఉన్నట్లు గుర్తించామని అధికారులు తెలిపారు. భూమికి ఐదు కిలోమీటర్ల లోతులో ఉదయం 5.36 గంటల సమయంలో కంపనలు సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ(ఎన్‌సీఎస్) తెలిపింది. ఈ ప్రాంతంలో భూమి కంపించిన సమయంలో పెద్దపెద్ద శబ్దాలు వినిపించినట్లు స్థానికులు తెలిపారు. భూమికి 5 నుంచి 10 కిలోమీటర్ల లోతులో సంభవించే భూకంపాలను సాధారణ భూకంపాలుగా పరిగణిస్తారు. వీటి తీవ్రత ఎక్కువగా ఉన్న సందర్భాల్లో ఎక్కువ నష్టం సంభవించేందుకు అవకాశముంటుంది. ఝీల్ పార్క్ ప్రాంతంలో ఏటా కనీసం రెండుమూడుసార్లు భూమి కంపిస్తుంటుందని స్థానికులు తెలిపారు. 2015లో ఇక్కడ సంభవించిన భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 3.3గా నమోదైంది. ప్రకంపనలతో భయపడిన ఢిల్లీ, నోయిడా, గ్రేటర్ నోయిడా, ఘజియాబాద్ ప్రాంతాల్లోని బహుళ అంతస్తుల భవనాల్లోని జనం భూకంపం వచ్చిందంటూ రోడ్లపైకి చేరుకున్నారు.

ఇంత తీవ్రమైన భూకంపం ఇంతకు ముందెన్నడూ తాము చూడలేదని పలువురు తెలిపారు. భారీగా శబ్దాలు రావడంతో ఎంతో భయపడిపోయామని చెప్పారు. భూకంపంతో ఎవరూ గాయపడలేదని, ఆస్తినష్టం సంభవించినట్లు సమాచారం లేదని అధికారులు తెలిపారు. ఢిల్లీ, సమీప ప్రాంతాల్లో సంభవించిన భూ ప్రకంపనలతో ఆందోళన చెందవద్దని ప్రధాని మోదీ ప్రజలను కోరారు. తదుపరి ప్రకంపనలు సంభవించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తలు తీసుకోవాలని 'ఎక్స్'లో సూచించారు. అధికారులు పరిస్థితులను గమనిస్తున్నారన్నారు. బిహార్‌లోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం భూమి కంపించింది. ముఖ్యంగా శివాన్ చుట్టుపక్కల జిల్లాల్లో భూ ప్రకంపనల తీవ్రత రిక్టర్ స్కేలుపై 4గా నమోదైంది. శివాన్‌లో ఉదయం 8 గంటల సమయంలో భూమికి 10 కిలోమీటర్ల లోతులో ప్రకంపనలను గుర్తించామని ఎన్‌సీఎస్ తెలిపింది. భూకంపం కారణంగా ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవించినట్లు ఎటువంటి సమాచారం లేదని అధికారులు తెలిపారు. సివాన్‌లో ప్రకంపనలతో భయకంపితులైన జనం ముందు జాగ్రత్తగా ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.

**తరచూ ఎందుకు?**

ఢిల్లీలో భూకంపాలు అసా ధారణమేం కాదు. ఢిల్లీ ప్రాంతం క్రియా శీల భూకంప జోన్ పరిధిలోకి వస్తుంది. హిమాలయాలకు దగ్గరగా ఉండటంతోపాటు ప్రపంచంలో అత్యంత భూకంప చురుకైన ప్రాంతాలలో ఒకటిగా ఉంది. కశ్మీర్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు విస్తరించి ఉన్న ఆవలి హిమాలయ పర్వతాలకు ఇవతలి వైపు హిమాలయాలకు మధ్య నెలకొన్న ఒత్తిడి( మెయిర్ బౌండరీ థ్రస్ట్%-%ఎంబీటీ) అత్యంత క్రియాశీలకంగా పనిచేస్తోంది. ఢిల్లీ%-%హరిద్వార్ రిడ్జ్, మహేంద్రగఢ్%-%డెహ్రాడూన్ ఫాల్ట్, మొరాదాబాద్ ఫాల్ట్, సోహ్నా ఫాల్ట్, యమునా నదీ రేఖతో సహా అనేక భూకంప అనుకూల ప్రాంతాలు దేశరాజధాని భూభాగానికి సమీపంలో ఉన్నాయి. దీంతో భూకంపాల తీవ్రత అధికం. ఢిల్లీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రకారం ఢిల్లీ భూకంప జోన్%-%4లో ఉంది. జోన్%-%4 అంటే భూకంపాల ప్రమాదం ఎక్కువ ఉంటుందని అర్థం. ఇలాంటి జోన్‌లో భూకంపాలు సాధారణంగా రిక్టర్ స్కేల్‌పై ఐదు లేదా ఆరు తీవ్రతతో వస్తాయి. అప్పు డప్పుడు ఏడు లేదా 8 తీవ్రతతో సంభవిస్తాయి. అయితే ఈ జోన్ పరిధినిరంతరం మారు తూ ఉంటుంది.

# బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్.. చికెన్ సేల్స్ ఢమాల్

(మొదటి పేజీ తరువాయి)



జగిత్యాల: బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్‌తో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా చికెన్ అమ్మకాలు భారీగా తగ్గాయి. చికెన్ సెంటర్లు గిరాకీ లేక వెలవెలబోతున్నాయి. కోళ్లకు బర్డ్‌ఫ్లూ వ్యాపిస్తోందని, చికెన్ తినొద్దని ఇటీవల ప్రభుత్వం నుంచి ప్రకటన రావడంతో కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు, కొన్ని జిల్లాలో బర్డ్‌ఫ్లూ కేసులు నమోదు కావడంతో ఉమ్మడి జిల్లాలో భయాందోళనకు గురవుతున్నారు. ఎక్కువగా ఉడికించిన చికెన్ తింటే వైరస్ ఉండదని అధికారులు చెబుతున్నా వైరస్ వ్యాపిస్తోందని సోషల్ మీడియాలో ఎక్కువ వైరల్ కావడంతో ప్రజలెవరూ ముందుకు రావడం లేదు. మరోవైపు చికెన్ అమ్మకాలు పడిపోయినా రేటు మాత్రం తగ్గడం లేదు. ఉమ్మడి జిల్లాలో ప్రతి చికెన్ సెంటర్‌లో సగానికిపై విక్రయాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. ప్రస్తుతం మంచి రోజులు కావడంతో రెండునెలలపాటు శుభకార్యాలు అధికంగా ఉన్నాయి. శుభకార్యాల్లో చికెన్ తప్పనిసరి. ఈ క్రమంలో బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్‌తో వివాహాల్లో చికెన్ వడ్డించాలా..? వద్ద సంశయంలో ప్రజలు ఉన్నారు. చాలా మంది చికెన్ తినాలంటే జంకుతుండటంతో మటన్, ఫిష్, ఎగ్స్ పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. చికెన్‌కు కొంత తక్కువ ధర ఉండటంతో చాలామంది దీనివైపే దృష్టి సారిస్తుంటారు. ప్రభుత్వ హాస్టళ్లు, వైద్య కళాశాల హాస్టళ్లలో చికెన్ నిలిపివేస్తున్నారు. మటన్, చేపలకు రేటు ఎక్కువగా ఉండటంతో అది కూడా పెట్టలేని పరిస్థితి నెలకొంది. చికెన్ విక్రయాలు పడిపోయినా ధరలు మాత్రం తగ్గడం లేదు. చికెన్ రేటు కిలోకు రూ.200 కిలో పలుకుతోంది. మరికొందరు కిలోకు రూ.180 నుంచి రూ.160వరకు విక్రయిస్తున్నారు. మరిన్ని రోజులు బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్ ఉండే అవకాశం ఉండటంతో చికెన్ సెంటర్ల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చికెన్ కాకుండా గుడ్ల విక్రయాలు కూడా సగానికి పడిపోయినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎక్కడ బర్డ్‌ఫ్లూ కేసులు నమోదు కాలేదని పశుసంవర్ధక శాఖ అధికారులు పేర్కొంటున్నా ప్రజల్లో మాత్రం భయాందోళనలు నెలకొన్నాయి. ఒకవైపు పశు వైద్యాధికారులు పౌల్ట్రీలపై దృష్టి పెట్టామని, అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంటున్నారు.

కానీ ప్రజల్లో మాత్రం భయాందోళనలు పోవడం లేదు. దుకాణాల అద్దె, వర్కర్స్‌కు జీతాలు, విద్యుత్ బిల్స్, కోళ్ల క్రయవిక్రయాల్లో పెట్టిన పెట్టుబడి రాక ఇబ్బందులకు గురవుతున్నారు. మళ్లీ ఎప్పుడు పుంజుకుంటాయో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కంపెనీల వద్ద కోళ్లను కొనుగోలు చేయకుండా ఉన్న కోళ్లను విక్రయించేలా చికెన్ సెంటర్ల నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ కంపెనీల వద్ద నుంచి కోళ్లను కొనుగోలు చేసినా సేల్స్ లేకపోవడంతో అధిక నష్టం వచ్చే అవకాశం ఉండటంతో చికెన్ సెంటర్ల నిర్వాహకులు భయాందోళన చెందుతున్నారు.

## తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. మూడు రాష్ట్రాల సీఎంలు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్, తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుతో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కన్వెన్షన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ హార్దిక అభినందనలు తెలుపుతూ రాసిన లేఖను నిర్వాహకులు చదివి వినిపించారు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్‌పో ప్రారంభోత్సవంలో ఏపీ సీఎం చంద్రబాబు, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్ పాల్గొన్నారు. ఈ ఎక్స్‌పోలో భాగంగా నిపుణుల మధ్య ఆలయాలపై చర్చలు, వర్క్‌షాపులు జరగనున్నాయి. టెంపుల్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో అంత్యోదయ ప్రతిష్ఠాన్ సహకారంతో తిరుపతిలోని ఆశ కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్జాతీయ దేవాలయాల సమావేశ ఎక్స్‌పో కొనసాగనుంది. దేవాలయాల నిర్వహణలో ఉత్తమ పద్ధతులను తెలియజేసే ఈ ప్రత్యేక జ్ఞాన పంచన కార్యక్రమంలో నిపుణుల నేతృత్వంలో చర్చలు, ప్రదర్శనలు, వర్క్‌షాపులు, మాస్టర్‌క్లాసులు- టెంపుల్ టాక్స్ జరుగనున్నాయి. 58 దేశాల నుంచి హిందూ, సిక్కు, బౌద్ధ, జైన మతాల భక్తి సంస్థల ప్రతినిధులు పలువురు పాల్గొంటారు. ఎ÷ఇఅచీ ద్వారా 58 దేశాల్లో 1,581 దేవాలయాలను ఒకే వేదికపై అనుసంధానించడం ఈ కార్యక్రమం ద్వారా చేపట్టనున్నారు. ఈ కన్వెన్షన్‌లో పునరుత్పాదక ఇంధనం, దేవాలయ పాలన, దేవాలయ ఆర్థిక వ్యవస్థ, స్మార్ట్ టెంపుల్ పరిష్కారాలు వంటి అంశాలపై సెమినార్లు నిర్వహిస్తారు.

## అర్హులందరికీ కార్డులు ఇవ్వాల్సిందే

వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, ఆలస్యం చేయకుండా కొత్త రేషన్‌కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఆ కోడ్ అమల్లో లేని జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ మొదలుపెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. కోడ్ ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టోటలైజర్ విధానం తేవాలి

'దీనిని నివారించడానికి టోటలైజర్ విధానాన్ని తేవాలి. దీనిని ఇప్పటికే ఎన్నికల సంఘం అభివృద్ధి పరిచింది. ఇందులో భాగంగా అభ్యర్థులకు పోలింగ్ బూ త్‌ల వారీగా పడిన ఓట్లను వెల్లడించబోరు. రాజకీ య ఏకాభిప్రాయంతో ఈ విధానాన్ని అమ ల్లోకి తేవాలి. ఓటరు గోప్యతను కాపాడేందుకు, ఓటింగ్ ప్రక్రియ సమగ్రతను పెంచేందుకు ఇది ఎంతో అవసరమని నమ్ముతున్నా'అని తున అన్నారు. కోట్లాది మంది వలస కార్మికులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు రిమోట్ ఓటింగ్ విధానాన్ని తప్పనిసరిగా అందుబాటులోకి తేవాలన్నారు. దొంగ ఓట్లు, ఒకే వ్యక్తి పలుమార్లు ఓటేసే వ్యవహారాలను సమర్థంగా అడ్డుకునేందుకు పోలింగ్ బూత్‌లలో బయోమెట్రిక్ ధ్రువీకరణను ప్రవేశపెట్టాలని సూచించారు. రాజకీయ పార్టీలు నిధులు, ఖర్చు వివరాలను ఆన్‌లైన్‌లో వెల్లడించే ప్రక్రియ మొదలైందన్నారు. ఆర్థిక పారదర్శకత, విశ్లేషణల కోసం ఈ ప్రక్రియను తప్పనిసరి చేయాలని సూచించారు. ఓటర్లు ఉత్సాహంగా, పూర్తి స్థాయిలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న చోట కూడా ఫలితాల అనంతరం రాజకీయ పార్టీలు ఈసీ, అధికారులపై సందేహాలను వ్యక్తం చేయడం ఖండించాల్సిన అంశమని రాజీవ్ కుమార్ చెప్పారు. 'పోలింగ్ లేదా కౌంటింగ్ ముమ్మరంగా జరుగుతున్న వేళ తప్పుడు ఆరోపణలు, వదంతులు మీడియాతోపాటు సామాజిక మాధ్యమ వేదికలపై ఒక్కసారిగా వ్యాప్తి చెందుతున్నాయి. ప్రజలను తప్పుదోవ పట్టించడం, వారిని అయోమయానికి గురి చేయడమే వీటి లక్ష్యం. అయితే, ఎన్నికల సమగ్రతను కాపాడటం, ప్రశాంతంగా ఎన్నికలు జరపడాన్నే లక్ష్యంగా పెట్టుకున్న ఈసీ ఇటువంటి వాటిని పట్టించుకోలేదు'అని అన్నారు. ఎన్నికల ఫలితాలను జీర్ణించుకోలేని వారు ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేసే ధోరణులు పెరుగుతుండటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవస్థలపై ఉద్దేశపూర్వకంగా దాడులు చేసే వారిని ప్రజలు నమ్మబోరని ఆయన వ్యాఖ్యానించారు.

## జీబీఎస్ వ్యాధిపై ఆందోళన అవసరం లేదు

అమరావతి: గులియన్ బారీ-సిండ్రోమ్ జీబీఎస్ వ్యాధిపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో జీబీఎస్ బాధితులకు అందించేం దుకు సరిపడా ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు ఉన్నాయి. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ వ్యాధి సోకినా 85 శాతం చికిత్స అవసరం లేకుండా తగ్గిపోతుంది. 15 శాతం మాత్రం ఇంజెక్షన్లు ఇవ్వాల్సిన అవసరం వస్తుందని అన్నారు. దీనివ్యాప్తిపై ఆందోళన కలుగుతున్న వేళ ఆయన అధికారులతో సమీక్షించారు. అనంతరం సచివాలయంలో ఆయన ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. జీబీఎస్ రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. జీబీఎస్ రోగులకు సరిపడా ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. చికిత్స తీసుకోకుండానే చాలావరకు వ్యాధి తగ్గిపోతుందని చెప్పారు. రాష్ట్రంలో 43 జీబీఎస్ కేసులు నమోదు కాగా.. ప్రస్తుతం 17 మంది చికిత్స పొందుతున్నారు. గతేడాది, ఈ ఏడాది కలిపి మొత్తం రోగుల పూర్వాపరాలను పరిశీలించి.. ఈ వ్యాధి సోకడానికి కారణాలు, దారితీసే పరిస్థితులను గుర్తించాలని వైద్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించామని అన్నారు.

## తెలంగాణ జాతికి కేసీఆర్ హీరో

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: 'తెలంగాణ జాతిపిత కేసీఆర్. నా ఒక్కడికే కాదు అందరికీ ఆయన బాపు. తెలంగాణ జాతికి, నాలుగు కోట్ల ప్రజలకు హీరో. సమైక్య పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించిన మహానుభావుడు. కారణ జన్ముడు ఆయన. కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా పూర్వజన్మ సుకృతం'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్‌రావు 71వ జన్మదినం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో జరిగిన వేడుకల్లో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ధన, కుల, మీడియా బలం లేకున్నా.. 25 ఏళ్ల క్రితం జనబలం, గుండె బలంతో పార్టీని ఏర్పాటు చేసి అవమానాలు, ప్రతికూల ఫలితాలను ఎదుర్కొని తెలంగాణ కలను సాకారం చేశారు'అని అన్నారు. తెలంగాణలోని ఏ మూలకు వెళ్లి పలకరించినా అన్ని వర్గాలు.. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాయని పేర్కొన్నారు. 'తెలంగాణ అనే పసిగుడ్డును తిరిగి ఆయన చేతిలో పెట్టడమే కేసీఆర్‌కు మనం ఇచ్చే బహుమానం. కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా 60 లక్షల మంది గులాబీ సైనికులు పనిచేయాలి'అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

**నాలుగు కోట్ల ప్రజల భావోద్వేగం: హరీశ్‌రావు**

'కేసీఆర్ ఒక వ్యక్తి కాదు. నాలుగు కోట్ల ప్రజల భావోద్వేగం. ఆయనకు తెలంగాణతో ఉన్న బంధం, తల్లీబిడ్డల పేగుబంధం లాంటిది. గతంలో తెలుగుదేశంలో పనిచేసినా కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రశ్నించారు. కేసీఆర్ మొండి పట్టుదల వల్లే తెలంగాణ రాష్ట్ర కల సాకారమైంది. తెచ్చిన తెలంగాణను కన్నబిడ్డలా చూసుకుని, పదేళ్లలో అన్ని రంగాల్లో తీర్చిదిద్ది దేశానికే రోల్‌మోడల్‌గా చేశారు. కేసీఆర్ తెచ్చిన తెలంగాణలో సీఎం రేవంత్ 20%-%20 మ్యాచ్‌లు అంటూ.. డబ్బుల కోసం తొండి మ్యాచ్ ఆడుతున్నారు.దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలని రేవంత్ తాపత్రయపడుతున్నారు. అన్ని వర్గాలూ.. రేవంత్ పాలన బాగోలేదంటూ, కేసీఆర్‌ను మళ్లీ సీఎంగా కోరుకుంటున్నాయి. భవిష్యత్తులో మరో మూడు టర్ములు బీఆర్ఎస్ గెలుపొందడానికి కృషి జరుగుతోంది'అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. 'రేవంత్ ఒక పిల్ల కాకి. కేసీఆర్ కళ్లు తెరిస్తే ఆయన పని ఖతమవుతుంది'అని శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి అన్నారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర ముఖ్య నేతలు కలసి కేసీఆర్ 71వ పుట్టిన రోజు సందర్భంగా 71 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. కేసీఆర్ రాజకీయ నేపథ్యం, తెలంగాణ ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తు చేసేలా రూపొందించిన ఫొటోలు, వీడియోను ప్రదర్శించారు.పార్టీ నేతలు కవిత, బండ ప్రకాశ్, మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, సత్యవతి రాథోడ్, రవిచంద్ర, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కాలేరు వెంకటేశ్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్, హరీశ్‌రావు సహా పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు వందల సంఖ్యలో కేసీఆర్‌ను కలసి శుభాకాంక్షలు చెప్పేందుకు ఎర్రవల్లికి బయలుదేరి వెళ్లారు.

## కూటమికి కళ్లెం వేయండి

(మొదటి పేజీ తరువాయి)



అమరావతి: స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీల అరాచకాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు చేసింది. అధికార కూటమి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతోందని చెప్పింది. రాష్ట్రంలో ఉప ఎన్నికలను సజావుగా నడిపించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేసింది. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైఎస్సార్‌సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేమినేని అవినాష్ తుదితరులతో కూడిన వైఎస్సార్‌సీపీ బృందం సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నిని కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేసింది. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. పిడుగురాళ్ల ఎన్నిక రద్దు చేయాలి: ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఉప ఎన్నికల్లో గెలవడానికి కూటమి నేతలు పోలీసు వ్యవస్థలను అడ్డుపెట్టుకొని వైఎస్సార్‌సీపీ శ్రేణులను భయపెడుతున్నారని, ఇళ్లను కూల్చివేసి, అరాచకాలకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిడుగురాళ్ల ఎన్నికను రద్దు చేసి, మరోసారి ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. తునిలో కూటమి పార్టీ ల వల్ల ఇప్పటికి రెండు దఫాలు వాయిదా పడిందని చెప్పారు. పాలకొండలో ఒకే ఒక్క ఎస్సీ సభ్యురాలు ఉంటే ఆమెను కూడా వారి పార్టీ తరపున నిలబెట్టే ప్రయత్నం చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా చూడాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రతినిధులను భయపెట్టి ఓట్లేయించుకుంటున్న టీడీపీ నేతల అకృత్యాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని వైఎస్సార్‌సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ అన్నారు. తునిలో ఏకంగా మాజీ మంత్రి దాడిశెట్టి రాజాపైనే దాడి చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీల దౌర్జన్యాలపై ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు చేయడం ఇది నాలుగోసారి అని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. అధికార పార్టీ ఆగడాలను, అప్రజాస్వామిక విధానాలను అధికారులు చేష్టలుడిగి చూస్తున్న వైనాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో లోకేశ్ రెడ్ బుక్ రాజ్యాంగం తప్ప అధికారవ్యవస్థలేవీ పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం కోసమే చలో తునికి పిలుపునిచ్చామన్నారు. పాలకొండ, తుని, పిడుగురాళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రతినిధులమీద అధికార పార్టీ దౌర్జన్యాలు, కిడ్నాపులు చేస్తూ దమనకాండకు పాల్పడుతోందని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నీ వారసత్వానికి అర్హుడుగా ఉంటానికి ప్రతిక్షణం కృషి చేస్తా

### మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** మీ వారసత్వానికి అర్హుడుగా ఉంటానికి ప్రతీ క్షణం కృషిచేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ట్వీటర్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'ప్రతి తండ్రీ తమ పిల్లల హీరో అని అంటారు. నా తండ్రి నా ఒక్కడికే కాదు.. తెలంగాణ హీరో కావడం నా అదృష్టం. కల కనడం.. దాని కోసం హద్దులేని నిబద్ధతతో బయలుదేరారు. విమర్శకులను ఎదుర్కోవడం, అది ఎలా నెరవేరుతుందో వారికి గర్వంగా చూపించారు. తెలంగాణ అనే కలను ప్రేమించారు. వ్యక్తిగత జీవితం గురించి ఆలోచించకుండా తెలంగాణ సాధించారు. మీరు గర్వంగా మీ కొడుకని పిలుచుకునే వ్యక్తి కావడమే నా లక్ష్యమని కేటీఆర్ తెలిపారు.

# ప్రారంభమైన పెద్దగట్టు జాతర

**ఎటుచూసినా జనసంద్రం...**

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు**

**ఈనెల 20 వరకు ట్రాఫిక్ మళ్లింపు : డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి**





**సూర్యాపేట(క్రైమ్ మిర్రర్):** శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి దేవరపెట్టె చేరుకోవడంతో దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రారంభమైంది. 'ఓ లింగ ఓ లింగా' నామస్మరణతో పెద్దగట్టు మారుమ్రోగుతోంది. గుట్ట చుట్టూ వాహనాలు చేరి.. జాతర భక్త జనసంద్రంగా మారింది. సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవులు ప్రకటించారు. గా తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తరువాత రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ఆదివారం రాత్రి ప్రారంభమైంది. జాతరలో కీలకమైన దేవరపెట్టె (అందెనపు చౌడమ్మ, లింగమంతుల స్వామి ఉత్సవ మూర్తులు)కు ఆనవాయితీ ప్రకారం కేసారం గ్రామంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవరపెట్టెను ఊరేగింపుగా ఆదివారం అర్ధరాత్రికి దురాజ్‌పల్లిలోని పెద్దగట్టుకు చేర్చారు. దీంతో జాతర ప్రారంభమైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. కేసారంలోని మెంతబోయిన వంశస్తులకు చెందిన దేవరగుడిలో దేవరపెట్టెకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మున్నా, గొర్ల, కులస్తులతోపాటు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వరెడ్డి, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఇక, పెద్దగట్టు జాతర నేపథ్యంలో హైదరాబాద్- విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్నామని కోదాడ డీఎస్పీ ఎం. శ్రీధర్‌రెడ్డి తెలిపారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు కోదాడ సమీపంలోని బాలాజీనగర్ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లించి, హుజుర్‌నగర్, మిర్యాలగూడ, నల్లగొండ, నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు పంపుతారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను కూడా అదే మార్గంలో కోదాడ వద్ద జాతీయ రహదారితో కలవనున్నాయి. ఈ నెల 20వ తేదీ వరకు ఈ ట్రాఫిక్ మళ్లింపు ఉంటుంది.

## మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70 ఏళ్లు పూర్తి చేసుకొని నేడు 71 వసంతంలోకి అడుగుట్టారు.. కేసీఆర్ పుట్టినరోజు సదర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా.. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు కూడా పెద్ద ఎత్తున కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహిస్తున్నారు. అయితే.. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఎక్స్‌లో బర్త్‌డే విషెస్ చెబుతూ పోస్ట్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి.. సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆకాంక్షించారు.. రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతూ ప్రజాసేవలో నిమగ్నం కావాలని రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు మరో గుడ్‌న్యూస్

### తెలంగాణ టు బెంగళూరు వెళ్లే ప్రయాణికులకు 10శాతం రాయితీ

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు కాంగ్రెస్ ప్రభుత్వం మరోగుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పటికే తెలంగాణలో మహాలక్ష్మీ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ కార్డ్ ఉన్న ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. ప్రయాణ ఛార్జీలో ఏకంగా 10 శాతం రాయితీని ప్రకటించింది. అయితే ఇది అన్ని రూట్లలో కాదు. తెలంగాణ నుంచి బెంగళూరుకు ప్రయాణించే వారికి టిక్కెట్ ధరలో పది శాతం రాయితీ కల్పిస్తున్న ప్రకటించింది. బెంగళూరు రూట్‌లో నడిచే అన్ని సర్వీసుల్లోనూ రానుపోనూ ఈ రాయితీ వర్తించనుంది. ఈ రాయితీ వల్ల ఒక్కొక్కరికి రూ.100 నుంచి రూ.160 వరకూ ఆదా అవుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ రూట్ లో టికెట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం వెబ్ సైట్‌ని సంప్రదించాల్సింది సూచించారు. అయితే తెలంగాణ నుంచి చాలా మంది బెంగళూరు సిటీకి వెళు ంటారు. వ్యాపార పనులపై, అలాగే ఉద్యోగ రిత్యా అక్కడ పనిచేసే వారు కూడా తరచూ బెంగళూరుకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇలాంటి వారికి ఇప్పుడు టీజీఎస్ ఆర్టీస్ ప్రకటించిన ఈ రాయితీ ఎంతో మేలు కూరుతుంది.

## కుటుంబ కలహాలతో నిండుప్రాణం బలి

### భార్య, పిల్లలను చూడటానికి వెళ్తే... నిప్పటించిన అత్తారింటివారు

### చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కొత్తగూడెం,(క్రైమ్ మిర్రర్):** కుటుంబ కలహాలు నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. దంపతుల మధ్య కలహాలు రావడంతో భార్య అలిగి పుట్టింటికి వెళ్లింది. తర్వాత భర్త.. అత్తగారింటికి వెళ్లి భార్య పిల్లలను చూద్దామనుకుంటే.. అత్తింటి వారు అతడిని అడ్డుకున్నారు. అంతేనా.. ఇంటి అల్లుడన్న విషయం మరచి అతడిపై అత్తామామ, బామ్మర్దులు ఏకంగా పెట్రోల్ పోసి నిప్పంటించి, ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. ఒళ్లంతా మంటలు రేగడంతో అతడు సమీపంలోని నీటి తొట్టిలో పడిపోయాడు. ఇరుగు పొరుగు గమనించి ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఈ దారుణ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం రామచంద్రునిపేటకు చెందిన ఎజ్జు వెంకటేశ్వర్లు, అనురాధ దంపతుల కుమార్తె కావ్య. ఆమెను మూడేండ్ల క్రితం పాల్వంచ మండలం దంతలబోరు గ్రామానికి చెందిన బల్లెం గౌతమ్ (24) ప్రేమ వివాహం చేసుకున్నాడు. గౌతమ్ ఎలక్ట్రిషన్ పనిచేస్తూ సుజాతనగర్‌లో నివాసం కాపురం పెట్టి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వారికి ఇద్దరు ఆడ పిల్లలు. అయితే 5 నెలల క్రితం భార్యాభర్తలు గొడవ పడటంతో కావ్య అలిగి పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో ఫిబ్రవరి 2న రాత్రి భార్యా పిల్లలను చూసేందుకు గౌతమ్ అత్తింటికి వెళ్లాడు. అయితే అల్లుడు గౌతమ్‌ను అత్త మామ, బామ్మర్దులు ఇంట్లోనికి అనుమతించలేదు. దీంతో వారి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారు గౌతమ్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించి ఇంట్లోకెళ్లి తలుపులు వేసుకున్నారు. మంటలకు తాళలేక గౌతమ్ కేకలు వేస్తూ పక్కనే ఉన్న నీటితొట్టిలో పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని అతడిని ఇరుగు పొరుగు ఖమ్మం హాస్పిటల్‌కి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు అక్కడ నుంచి వరంగల్ ఎంజీఎంకి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ గౌతమ్ మృతి చెందాడు. మృతుడి తండ్రి బల్లెం వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఖమ్మం స్టేషన్‌లో చురుకుగా పునరుద్ధరణ పనులు

### ఖమ్మం మీదుగా పలు రైళ్ల రద్దు



**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కాజీపేట-విజయవాడమధ్య మూడో రైల్వే లైన్ పనులు చకచక కొనసాగుతున్నాయి. రైల్వే అమృత్ పథకం కింద ఈ పనులు చేపట్టారు. ఖమ్మం మీదుగా హైదరాబాద్, వరంగల్, విజయవాడ పరిధిలో పలు రైళ్లను రద్దు చేసి మరీ వేగంగా పనులు చేస్తున్నారు. ప్రస్తుతం ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో ఇంటర్‌లాకింగ్ పనులు జరుగుతున్నాయి. దీని కోసం ఖమ్మం రైల్వే స్టేషన్‌లో రెండో ప్లాట్ ఫామ్‌ను కొంత మేర కూల్చివేశారు. కొండపల్లి నుంచి కాజీపేట వరకు పలు స్టేషన్లలో ఇప్పటికే లైన్ నిర్మాణం పూర్తయింది. మిగిలిన చోట్ల పనులు స్పీడప్ చేసి జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొండపల్లి - మధిర మధ్య మూడో లైన్ నిర్మాణం పనులు పూర్తికాగా ఇటీవల ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. మధిర నుంచి మోటమర్రి వరకు మూడో లైన్‌ను మార్చి వరకు, మోటమర్రి నుంచి పందిళ్లపల్లి స్టేషన్? వరకు ఏప్రిల్ లోపు పనులు పూర్తి చేయాలని ఎ÷-లాన్?చేస్తున్నారు. ఈ పనుల కారణంగా పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇదంతా పూర్తయ్యాక ఖమ్మం నుంచి డోర్నకల్ వరకు, ఆ తర్వాత మహబూబాబాద్‌వరకు పనులు చేయనున్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కాజీపేట-విజయవాడ మధ్య మూడో రైల్వే లైన్‌పనుల కారణంగా ఖమ్మం మీదుగా విజయవాడ, వరంగల్ వైపు వెళ్లే పలు రైళ్లను ఫిబ్రవరి 10 నుంచి 20వ తేదీ వరకు రద్దు చేశారు. మరికొన్ని రైళ్లను దారి మళ్లించారు.

## పోలీసులకు లిఖితపూర్వక వివరణ ఇచ్చిన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** ఫామ్‌హౌస్‌కు సంబంధించి వివరాలు ఇవ్వాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. దీంతో న్యాయవాదితో కలిసి వచ్చిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మొయినాబాద్ పోలీసులకు సోమవారం లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. కోడి పందాలు ఆడించిన ఫామ్ హౌస్ తనదేనని 2023 వర్రా రమేష్ కుమార్ రెడ్డికి లీజ్‌కు ఇచ్చినట్లు పోచంపల్లి పేర్కొన్నారు. రమేష్ కుమార్‌తో పాటు మరొకరి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు వెల్లడించారు. లీజ్ పత్రాలను కూడా పోలీసులకు అందజేశారు పోచంపల్లి. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. కోడి పందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వివరణ ఇచ్చారు. కాగా.. భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తి అదే ఫామ్‌హౌస్‌లో రెండు మూడు సార్లు పెద్దఎత్తన కోడిపందాలు, క్యాసినోలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇటీవల మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో మరోసారి కోడిపందాలు నిర్వహించాడు గబ్బర్ సింగ్. సంక్రాంతి పండగ తర్వాత మిగిలిన కోళ్లను ఫామ్‌హౌస్‌కు తీసుకువచ్చి కోడిపందేలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇందులో చాలామంది బిజినెస్‌మెన్స్, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కోడిపందాలకు హాజరయ్యారు. దీనిపై పక్కా సమాచారంతో ఎస్వోటీ పోలీసులు ఫామ్‌హౌస్‌పై దాడులు చేశారు. అయితే అప్పటికే పలువురు తప్పించుకోగా.. కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోళ్ల పందాలు నిర్వహిస్తున్న భూపతి రాజు శివకుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దాడిలో మొత్తం 64 మందిని అరెస్టు చేశారు. పందాలకు వినియోగిస్తున్న రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. ఈ వ్యవహారంపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో గేమింగ్ చట్టం, జంతువులపై క్రూరత్వం నిరోధక చట్టం కింద కేసు నమోదు అయ్యాయి. అయితే ఈ ఫామ్‌హౌస్ యజమానిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ ఉండటంతో ఆయనకు నోటీసులు నోలీసులు ఇవ్వగా, పోచంపల్లి శ్రీనివాస్ ఈ మేరకు వివరణ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో సోమవారం చోటుచేసుకుంది... పోలీసుల వివరాల ప్రకారం... మండలంలోని గొట్టిగార్పల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న బైకును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి జిల్లా దవాఖానకు తరలించారు. మృతులను జహీరాబాద్ మండలం అర్జునాయక్ తాండాకు చెందిన రాథోడ్ శంకర్, పవన్‌గా గుర్తించారు. జహీరాబాద్ నుంచి సిద్ధాపూర్ తాండాలోని తమ బంధువుల ఇంటికి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
ఎడిటోరియల్
4
మంగళవారం
18-2-2025

# కులగణన సర్వేతో ప్రభుత్వం అభాసుపాలు !



ప్రధాని మోడీ బిసి కాదు..ఆయన కులం తరవాత బిసిలో చేరింది...అందుకే మోడీ బిసి అయ్యారు. అందువల్ల ముందునుంచీ ప్రధాని మోడీ బిసి కాదు...ఈ విసయాన్ని ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తూ.. అసలు మోడీ బిసియే కాదని సెలవిచ్చారు. ఇప్పుడు మోడీ బిసి అయినంత మాత్రన ఒరిగేదేమీ లేదు. కానందువల్ల వచ్చే నష్టం కూడా లేదు. బిసి కులగణన సందర్భంగా జరుగుతన్న విమర్శలకు సమాధానం ఇచ్చే క్రమంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. నిజానికి రాజకీయాల్లో ఇలాంటి వ్యాఖ్యలే అస్థిరతకు కారణం అవుతాయి. తనకు రాజకీయల లబ్ది జరుగుతుందని భావించే సిఎం రేవం÷– ఈ వ్యాఖ్యలు చేశారు. ఇందులో సందేహం లేదు. దీనిని బిజెపి నేతలు సభజంగానే తిప్పికొట్టారు. సిఎం రేవంత్‌పైనా విరుచుకు పడ్డారు. రాహుల్ కులమేంటో చెప్పాలన్న డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలకు మేలుచేసేవి ఎంతమాత్రం కాదు. రెచ్చొగట్టే వ్యాఖ్యలతో రాజకీయాలను కలుషితం చేయరాదు. రాజకీయ నాయకులు అసలు విషయం మరచి, పాలనను మరచి ఇలాంటి వ్యాఖ్యలతో కాలక్షేపం చేస్తూ ఉంటారు. నిజానికి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 మాసాలు అవుతోంది. ఈ కాలంలో ఎన్ని మంచి పనులు చేశామో, ఎన్ని చేయలేకపోయామో ఆత్మవిమర్శల చేసు కోవాల్సి ఉంది. అలాగే కులగణనతో జరిగే లాభం అంతకన్నా లేదు. ఎందుకంటే కులగణనతో బిసి రిజర్వేషన్లు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి లేదు. అసెంబ్లీలో కులగణన సర్వే ప్రవేశ పెట్టిన ప్రభుత్వం ఓ రకంగా అభాసు పాలయ్యింది. అందుకే మరోమారు రీ సర్వేకు ఆదేశించింది. తొందరపడి సర్వే చేపట్టడం కేవలం రాహుల్‌ను సంతృప్తి పరచే రాజకీయ విన్యాసం తప్ప మరోటి కాదు. రాహుల్ ఆదేశాలను పాటించేందుకే ఉన్నానని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు..కనుక ఈ తతంగం అంతా అందుకోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలోనే తీవ్ర విమర్శలు రావడంతో కలుగణన రీసర్వే మొదలైంది. ఈనెల 28 వరకు కులగణనలో నమోదు చేసేందుకు ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రజలు మూడంచెల విధానంలో రెండోసారి సర్వే చేస్తోంది సర్కార్. మరోవైపు రీసర్వేపైనా వి విపక్షాలు మర్శలు గుప్పిస్తున్నాయి. చిత్తశుద్ధిలేని సర్వేలు ఎన్నిసార్లు చేసిన బూడిదలో పోసిన పన్నీరే అంటున్నాయి. తెలంగాణలో కులగణన తప్పుల తడక అంటూ విపక్షాలు, బీసీ , ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారంతా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నారు. రెండోసారి సర్వేకోసం మూడంచెల విధానాన్ని అధికారులు అమలు చేస్తున్నారు. ఆన్‌లైన్ తో పాటు ఆఫ్ లైన్‌లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుందని తెలిపారు. ఫోన్ చేసిన వారి ఇళ్లకి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది. గతంలో నిర్వహించిన సర్వేలో మొత్తం కోటి 15లక్షల కుటుంబాలకు గాను కోటి12 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించింది. కులగణనలో పాల్గనని 3లక్షల 56వేల మంది కోసం రెండోసారి సర్వేకు అవకాశం కల్పించింది. మొత్తంగా సర్వే అభాసు పాలయ్యింది. పరస్పర విమర్శలు మిగిలాయి. మోడీ కులంతో పాటు, రాహుల్ కులం గురించి కూడా విమర్శలు రావడం చూస్తున్నాం. ఇకపోతే పాలనా పగ్గాలు చేపట్టిన తరవాత కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంలోనే రేవంత్ రెడ్డి కాలం గడిచి పోతోంది. ఢిల్లీ ప్రదక్షిణలకే సమయం సరిపోవడం లేదు. ఢిల్లీ

నేతలు కూడా తరచూ తిప్పించుకునే పనిని మానడం లేదు. ఇకపోతే మంత్రులు ఎవరికి వారు యమునాతీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిస్థితి దినదినగండంగా ఉంది. స్పష్టమైన పనులు చేపట్టలేదు. పాలనలో దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ముద్ర పాలనపై ఇంకా పడలేదు. ఎందుకంటే కాంగ్రెస్ 15 నెలల పాలనలో ఏం జరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. కనీసం రేషన్ కార్డుల సంస్కరణలు జరగేలదు. కిలో బియ్యం ధరలను పెంచలేదు. ఖర్చులను తగ్గించుకోవడం లేదు. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రజలను ఎంతోకాలం నమ్మించలేమని కాంగ్రెస్ నేతలు తెలుసుకుంటే మంచిది. బిసి కులగణన లాంటిది హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం అభాసుపాలవుతోంది. రైతురుణ మాఫీ వల్ల లాభం కన్నా విమర్శలే ఎక్కువగా ఉన్నాయి. దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేరలేదు. రైతు రుణ మాఫీ చేసి కూడా విమర్శలు ఎదుర్కొంటున్నారు. రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు సక్రమంగా జరగలేదు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా నేతల్లో స్పష్టత లేదు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే సాధ్యమా అన్నది ఆలోచన చేయడం లేదు. పేదలకే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు అన్న ధృడవైఖరి కొరవడింది..మొత్తం మీద రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆశించిన మేర పనిచేయడం లేదన్న అభిప్రాయం వ్యాపిస్తోంది. ఈ వ్యతిరేక భావనను మొగ్గలోనే తొలగించని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత అప్రతిష్ఠపాలవుతుంది. కేంద్రంలోని కాంగ్రెస్ అధిష్టానం కూడా స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించాలి. అదేపనిగా నేతలను ఢిల్లీకి పిలించుకుని కాలక్షేపం చేసే ప్రయత్నాలు మానుకోవాలి. లేకుంటు కాంగ్రెస్ మారదన్న ధృడవైరికి ప్రజలు రాగలరు.

ఎడిటోరియల్



## రాష్ట్ర కాంగ్రెస్‌లో అయోమయ పరిస్థితులు ?

### దీపాదాస్ మున్షీ మార్పు దేనికి సంకేతం
### మీనాక్షి నటరాజన్ నియామకం కలసి వచ్చేనా



తెలంగాణలో కాంగ్రెస్ శ్రేణులను ఏకతాటిపైకి తేవడం, ప్రభుత్వంతో సమన్వయం చేయడంలో కాంగ్రెస్ వ్యవహారాల రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ పూర్తిగా విఫలం అయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ఆమె పెద్దగా ప్రభావం చూపలేకపోయార. అలాగే పార్టీ శ్రేణులు కలసి నడిచేలా చేయలేకపోయారన్న అపవాదు ఉంది. ఈ క్రమంలో అనూహ్యంగా అమెను మార్చారు. ఆమె స్థానంలో మీనాక్షి నటరాజన్ ను నియిమించారు. నిజానికి ఇది ఊహించని పరిణామం. ఇకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో మునిగిందంటూ విమర్శలు చేస్తున్న సిఎం రేంవత్ , మంత్రులు తమ హయాంలో జరుగుతున్న అవినీతి గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అందకే అవినీతి విషయంలో కూడా ప్రభుత్వంపై విమర్శలు మొదలయ్యాయి. కొంత మంది మంత్రులు ఒంటెద్దు పోకడలతో ఉన్నారు. ఇలాంటి వారిని మందలించి దారికితేవడంలో దీపాదాస్ మున్షీ విఫలం అయ్యారు. అలాగే ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని కొందరు శాసనసభ్యులు వాపోతున్నారు. వారు ప్రత్యేకంగా గ్రూప్ మీటింగ్‌లు పెట్టుకుంటున్నారు. ఎమ్మెల్యేలలో నెలకొన్న ఈ భావన అసంతృప్తికి దారి తీయకముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేల్కొనడం మంచిది. అందుకే ముందుగా దీపాదాస్‌పై వేటు పడిందన్న విమర్శా ఉంది. పార్టీ ఫండ్ కోసం తెలంగాణపై ఆధారపడుతున్న కాంగ్రెస్ అధిష్ఠానం ప్రభుత్వ పనితీరు

మెరుగుకు మార్గదర్శనం చేయలేని పరిస్థితిలో ఉంది. కర్ణాటక కాంగ్రెస్ నాయకులు చేతులెత్తేయడంతో ప్రతి అవసరానికీ కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై ఆధారపడుతోంది. ఈ కారణంగా ప్రభుత్వంలో అవినీతి పెరగడానికి ఆస్కారం ఏర్పడుతోంది. ఈ క్రమంలోనే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని మార్చడం ద్వారా కాంగ్రెస్ అధిష్ఠానం వ్యతిరేక సందేశం ఇచ్చిందని అంటున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్న భావన విస్తృతంగా ఉంది. ఈ కారణంగా ఎన్నికల ఫలితాల తర్వాత డీలా పడిపోయిన భారత రాష్ట్ర సమితిలో భవిష్యత్తుపై ఆశలు చిగురిస్తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడే ప్రమాదం పొంచి ఉండటం కూడా రేవంత్ సర్కార్‌కు సవాలు కానుంది. సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పును ఇస్తుందో అన్న ఆసక్తి నెలకొంది. తమకు అనుకూలంగా తీర్పు వస్తుందన్న భరోసాలో బిఆర్ఎస్ ఉంది. సుప్రీం తీర్పు వల్ల ఉప ఎన్నికలు వస్తే ఫలితం ఎలా ఉంటుందోనన్న బెంగ పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలలో ఉంది. ఈ కారణంగా వారిలో కొందరు సొంతగూటికి చేరే ఆలోచన చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే రేవంత్ సర్కార్‌కు నైతికంగా దెబ్బ తినగలదు.. కేటీఆర్ పదేపదే చెబుతున్నట్లుగా ప్రజలు బిఆర్ఎస్ పాలనకోసం ఎదురుచూడడం లేదుగానీ, కాంగ్రెస్ ప్రభుత్వంపై మాత్రం పెదవి విరుస్తున్నారు. ఇకపోతే ఎదురుదాడి చేసే క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న విమర్శలు లేదా వ్యాఖ్యలు లేనిపోని అనర్థాలను తీసుకుని వస్తున్నాయి.

## హర్వర్డ్ వర్సిటీ ర్యాపిడ్ ఫైర్ ఇంటర్వ్యూ

### అసక్తికరంగా సమాధానం ఇచ్చిన నీతా అంబానీ

రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ ర్యాపిడ్ ఫైర్‌లో అడిగిన ఓ ప్రశ్నకు ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఆమె ఇచ్చిన రిప్లైతో వీక్షకులు చిరునవ్వులు చిందించారు.వారాంతంలో నీతా అంబానీ హార్వర్డ్ ఇండియన్ కాన్ఫరెన్స్ 2025లో పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన ర్యాపిడ్ ఫైర్ ఇంటర్వ్యూలో కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ప్రధాని మోద, ముకేశ్ అంబానీ వీరిలో మీకు ఎవరు గొప్ప అని అడగ్గా.. 'ప్రధాని నరేంద్రమోదీతో దేశానికి చాలా మంచి జరుగుతోంది. నా భర్త ముకేశ్ అంబానీతో మా ఇంటికి మంచి జరుగుతోంది' అని జవాబిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నవారంతా చిరునవ్వులు చిందించారు. తెలివైన సమాధానం ఇచ్చారంటూ చప్పట్లతో అభినందించారు.
అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఈనెల 15, 16 తేదీల్లో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక వార్షిక భారత సదస్సులో నీతా అంబానీ కీలకోపన్యాసం చేశారు. భారత వాణిజ్యం, విధానాలు, సంస్కృతి వంటి అంశాలపై మాట్లాడారు. ఆధునిక ప్రపంచంలో భారత కళలు, సంస్కృతిలోని వివిధ కోణాలు.. అవి పోషించే గణనీయమైన పాత్రపై చర్చించారు.ఈ సందర్భంగా నీతాకు అమెరికాలో అరుదైన గౌరవం లభించింది. దాతృత్వ, సామాజిక సేవా కార్యక్రమాలతో గ్లోబల్ ఛేంజ్ మేకర్‌గా నీతా అంబానీ నిలుస్తున్నారని మసాచుసెట్స్ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇందుకు గాను బోస్టన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మకమైన గవర్నర్ ప్రశంసాపత్రాన్ని నీతా అంబానీకి ఆ రాష్ట్ర గవర్నర్ మౌరా హీలీ అందజేశారు.



## ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు

### రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు
### అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోడీ హెచ్చరిక

దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు పలు పరిసర ప్రాంతాల్లో సోమవారం భూకంపం సంభవించింది. తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో ప్రకంపనలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తెల్లవారుజాము కొద్ది సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు అయింది. ఢిల్లీతోపాటు నోయిడా, గురుగాం ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి.దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూప్రంకపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ ఎక్స్ వేదికగా తెలిపింది. భూకంప కేంద్రం లోతు కేవలం 5 కిలోమీటర్లు మాత్రమేనని స్పష్టం చేసింది. కొన్ని సెకన్ల పాటు మాత్రమే భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన జనం ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. మంచం నుండి కిటికీ వరకు ప్రతిదీ కదలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దిల్లీ, నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 4.0గా నమోదైంది. ధౌలా కాన్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజీ సమీపంలో 5 కిలోమీటర్ల భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రకంపనలు సంభవించిన సమయంలో భారీ శబ్దం వినిపించడంతో ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ఢిల్లీలో సంభవించిన భూకంపంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని... అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని, ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. భద్రతా చర్యలు పాటించాలని, పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'దిల్లీ, పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి. భద్రతా చర్యలు పాటించాలి. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ వెల్లడించారు.

## పెద్దగట్టు జాతరతో ట్రాఫిక్ ఆంక్షలు

### హైదరాబాద్-విజయవాడ మధ్య దారి మళ్లింపులు

హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి మధ్య రాకపోకల సాగిస్తున్న వారు ట్రాఫిక్ హెచ్చరికలు గమనించి పోవాల్సి ఉంది. ఎందుకంటే హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.. సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర సందర్భంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పోలీసులు ఆంక్షలు విధించారు. లింగమంతుల స్వామి జాతర ఐదు రోజులపాటు జరిగనుంది.. ఈ జాతరకు లక్షలాదిమంది భక్తులు తరలివస్తున్నారు. తెలంగాణలో పెద్దగట్టు జాతరగా ప్రసిద్ధికెక్కిన లింగమంతుల స్వామి జాతర ప్రారంభమైంది. రాష్ట్రంలో మేడారం సమ్మక్క–సారలమ్మల జాతర తరువాత రెండవ అతిపెద్ద జాతరగా దీనికి పేరుంది. యాదవుల ఆరాధ్య దైవం లింగమంతుల స్వామి జాతర ఆదివారం అర్థ రాత్రి కేసరం నుంచి పెద్దగట్టు దేవరపెట్టే రాకతో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఐదు రోజులపాటు జరగనున్న జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు. భక్తులు గజ్జెల లాగులు ధరించి, కత్తులు, కటర్లు, డప్పు వాయిద్యాలతో గుట్ట పైకి చేరుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.. దీంతో జాతర జనసంద్రమైంది.. కాగా.. సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర సందర్భంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పోలీసులు ఆంక్షలు విధించారు. జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు జాతీయ రహదారిపై ఆంక్షలు విధించారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్..





**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,ఉద్యమ నేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదినం సందర్భంగా ఈరోజు మమత హాస్పిటల్ నందు కేక్ కటింగ్ మరియు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనైనది. కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో పువ్వాడ అజయ్ కుమార్ గారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ 35 పార్టీలను ఏకం చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఒక్కడిగా బయలుదేరి రాష్టాన్ని సాధించారు. 2023లో తెలంగాణ ప్రజలు కొంచెం తికమక్క పడ్డారు,ఇప్పుడు ప్రజలకు అర్థమైంది. బీఆర్ఎస్ గురుకుల పాఠశాలలో కొన్ని వేల అప్లికేషన్లు వచ్చేవి కాంగ్రెస్ పాలనలో సరైన సదుపాయాలు లేక దుర్భరమైన పరిస్థితిలో ఉన్నారు.కేసీఆర్ కు పేరు రాకూడదని కేసీఆర్ కట్టిన అంబేద్కర్ విగ్రహం దగ్గర గేట్లు ఓపెన్ చేయట్లేదుకేసీఆర్ కట్టిన సెక్రటేరియట్లో రాత్రిపూట వర్క్ చేస్తున్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చారు. కాంగ్రెస్ పాలనలో పేర్లు మార్పు తప్పితే ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు.తెలంగాణ సమాజం ఆలోచిస్తున్నారు..జరిగిన పొరపాటు కు చింతిస్తున్నారు14 నెలల్లోనే కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు.తెలంగాణ ప్రజలు కెసిఆర్ లాంటి పరిపాలన దక్షుని కోరుకుంటున్నారు.అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల కోసమే....బీఆర్ఎస్ పార్టీ.ఎక్కడ ఉన్నా ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారు.కేటీఆర్ నాయకత్వంలో ఐటి రంగంలో తెలంగాణ రాష్ట్రం అద్భుతంగా ముందుకు పోయింది.లంగచర్ల గిరిజన రైతులకు కేటీఆర్ అండగా నిలిచారు.కాంగ్రెస్ పాలనలో మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేదు.రుణమాఫీ అరకొరక చేశారు.రైతుల పండించిన ఏ పంటకు కాంగ్రెస్ పాలనలో గిట్టుబాటు ధర లేదు. 420హామీలు, ఆరు గ్యారెంటీలు ఏ ఒక్కటి కూడా సరిగ్గా అమలు కాలేదు.ప్రజల ఆశపడి ఓటు వేశారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు నిలదీయాలి.కెసిఆర్ సక్కగా నిలబడుడు కాదు తెలంగాణ సమాజాన్ని చక్కగా నిలబెట్టిండు.కేసీఆర్ గారు ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించి తెలంగాణ సమాజం కోసం పాటుపడాలని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ డీసీసీబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,సీనియర్ నాయకులు %=జీజ% కృష్ణ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,మండల అధ్యక్షుడు వీరునాయక్,మహిళా అధ్యక్షురాలు కొల్లు పద్మ,ప్రచార కార్యదర్శి షకీనా,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.రక్తదానం చేసిన వారిలో పిన్ని కోటేశ్వరరావు,బొమ్మేర రామ్మూర్తి,పల్లి ఉపేందర్,మాతంగి అనిల్ పోటు శరత్,మిరియాల రమేష్,మున్నా,చంటి,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సంస్థాన్ నారాయణపుర్,ఫిబ్రవరి 17(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా లో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విచ్చేసి కేక్ కట్ చేసి వృద్ధులకు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు,అనంతరం నూతన బిఆర్ఎస్ భవనాన్ని ప్రారంభించడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు,తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ సీఎం అవుతాడని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్రి నరసింహ, మాజీ సర్పంచులు మైల యాదవ రెడ్డి, బిక్షపతి, పాపయ్య, పాండురంగ నాయక్, కట్టెల సురేష్,మన్నే చిత్ర సేన రెడ్డి,మాజీ ఎంపిటిసి దోటి గడ్డం పెంటయ్య,అండోజు శంకర చారి,గ్రామ శాఖ అధ్యక్షుడు చిలివేరు బిక్షం,తెలంగాణ బిక్షం,గంగాదేవి, సత్తయ్య,రాజు, లక్ష్మారెడ్డి రాచకొండ గిరి, ఎడ్ల సత్తయ్య, బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్,పగిల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం కృషి చేయాలి..!

### టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య..!

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, షాద్ నగర్:** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మాత్రమేనని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం రాష్ట్రవ్యాప్తంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోగానీ,దేశంలో గానీ జర్నలిస్టుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని, హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.



ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, కార్యదర్శి జగదీష్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, జిల్లా కార్యదర్శి సైదులు జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్ నరేష్ నరసింహారెడ్డి ఆంజనేయులు లక్ష్మణ్ భరత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో మార్చి నెలాఖరు నాటికి ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయంతం చేయాలని పిలుపు ఇచ్చారు.

## ఎమ్మెల్యే వీరేశం ను కలిసిన గోకులకృష్ణ యాదవ సంఘం సభ్యులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల పట్టణంలో శ్రీ గోకులకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశమును మర్యాదపూర్వకంగా కలసి పట్టణంలో సంఘం భవన నిర్మాణానికి సహకారాన్ని అందించాలని కోరడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తూ రాబోయే రోజుల్లో కచ్చితంగా యాదవ సంఘం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని భవనం ఏర్పాటుకు ఖచ్చితంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్,కడారి సత్యనారాయణ, సాగర్ల మహేష్,నీలా నరేష్, నారాబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్పల్లి మండల మాల మహానాడు కమిటీ ఎన్నిక.

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ,మాలల అభ్యున్నతి కొరకై నిరంతరం కృషి చేస్తూ,సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేయుటకై,సోమవారం రోజు శంకర్పల్లి మండల మాల మహానాడు కమిటీని అందరి సమక్షంలో,అందరి ఆమోదంతో ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ వివరాలు అధ్యక్షులు మల్లెపూల శంకరయ్య కచ్చిరెడ్డిగూడెం, ఉపాధ్యక్షులుమాదోల్ల మల్లికార్జున్ చందిప్ప, అధ్యక్షులు నీరటి వెంకటేష్ టంగుటూరు, ప్రధాన కార్యదర్శి బేగరి నర్సింలు బుల్కాపూర్, కోశాధికారి రమేష్ చిన్నన్న గూడెం, కార్య నిర్వాహక సభ్యులు నక్క సతీష్ కొజ్జాగూడ,మర్రివాగు రాములు కొండకల్, వెంకటరాజు కొండకల్, మాల మానేయ్య అంతప్పగూడ,మధు గణేష్ నగర్,కోడి విష్ణు టంగుటూరు,బేగరి జంగయ్య జన్వాడ,బేగరి కుమార్ సింగపూర్,మాల మహేష్ మోకిలా,నామాల బుజ్జయ్య భయాన్నగూడ, కొత్తపల్లి మహేష్ బాబు మాసాని గూడ, జైపాల్ అలంకన్గుడ,సాయికుమార్ గోపులారం,లక్ష్మణ్ పరవేద,నరేందర్, శీను,గాజుల గూడ,బేగరి ఆకాష్,మాల ప్రకాష్,కొత్తపల్లి,జగదీష్ చిన్న శంకర్పల్లి,శేఖర్ చందిప్ప. ప్రచార కార్యదర్శులు మాల మాణిక్యం బుల్కాపూర్, నక్క నవీన్ కుమార్ కొజ్జాగూడ, రవి పర్వేద, గుట్ట మహేందర్ అమ్డిపురం శ్రీకాంత్ బుల్కాపూర్,కోడి కిరణ్ శంకర్పల్లి. ముఖ్య సలహాదారులు మాల బాలయ్య, మాల నర్సింహులు, బండారి బాలకిషన్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఎస్సీ ఉప కులాల వర్గీకరణ 2011జనాభా ఆధారంగా చేయడం అశాస్త్రియమైనదని, అందులో మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడం అన్యాయమైనదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంలో పునరాలోచన చేయాలని,లేని పక్షంలో రాబోయే రోజుల్లో మాలల సత్తా ఏమిటో చూపిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మాల వికాస్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు బిఆర్ఎస్ నిర్వహించే రైతు దీక్ష హాస్య స్పదం

### రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, హుస్సేన్..



**మాడ్గుల( క్రైమ్ మిర్రర్):** ఆమనగల్ మండల కేంద్రంలో నేడు నిర్వహించే బిఆర్ఎస్ దీక్ష రైతు దీక్ష అని చెప్పుకోవడం హాస్యస్పదంగా ఉందని మాడ్గుల మండల రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, హుస్సేన్ అన్నారు.అబద్ధపు హామీలతో దశాబ్ద కాలం అధికారంలో ఉండి నేడు రైతు దీక్ష చేయడం హాస్యస్పదమని వారు విమర్శించారు.మాడ్గుల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలొ వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాలనలో రైతులకు ఏనాడు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేయలేదని వారు విమర్శించారు.అధికారం కోల్పోయిన యేడాదికే రైతు దీక్ష చేయడం విడ్డూరంగా ఉందని వారు విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏకకాలంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ అని చెప్పి, విడుతల వారిగా చేసి అది కూడా 10 శాతం చేయలేదని విమర్శించారు.గత రెండు పర్యాయలుగా దళితులను మోసం చేసి మూడు ఎకరాల వ్యవసాయ భూమి,దళిత ముఖ్యమంత్రిని చేస్తానని గద్దనెక్కి దళితులను నిండా ముంచిన ప్రభుత్వం మీ బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అదేవిధంగా రైతుల పంటలకు కనీస మద్దతు ధర కూడ ఇవ్వకుండ మోసం చేసీ వరి వేస్తె ఊరే అని రైతులను బెదిరించిన ప్రభుత్వం మీ బిఆర్ఎస్ ప్రభుత్వం కదా అని ప్రశ్నించారు.గత పది సంవత్సరాలలో రైతుబంధు పేరు చెప్పి గుట్టలకు, చెరువులకు,ఇండ్ల ప్లాట్లకు, రోడ్లకు,భూస్వాములకు కమిషన్ల కోసం వైల కోట్ల నిధులను దుర్వినియోగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ ఒక్క రైతు బాగుపడలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన ఒక సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో దీనికి రైతులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకాలు చేశారన్నారు.అదేవిధంగా రైతు భరోసాలో భాగంగా సంవత్సరానికి ఎకరాకు 12 వేల రూపాయలు రైతు ఖాతాలో జమ చేస్తున్నామని ఇప్పటికే చాలామంది రైతులకు ఎకరాకు 6 వేల రూపాయలు బ్యాంకు అకౌంట్ లో జమ అయ్యాయని తెలిపారు.అదేవిధంగా భూమిలేని గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు రైతు ఆత్మీయ భరోసాలో భాగంగా 12 వేల రూపాయలు మహిళలకు అందజేస్తున్నామని వారు తెలిపారు.ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ఏర్పడిన యేడాదిలొ ఎన్నో అభివృద్ధి పనులు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేయడం వారికి తగదని అన్నారు.

## శిక్షణ శిబిరానికి హాజరైన జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇమ్రోజ్

**జుక్కల్ క్రైమ్ మిర్రర్:** హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియమ్మ కుటీరంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన యువ క్రాంతి బునియాద్ మూడు రోజుల శిక్షణ శిబిరం కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూధన్ రెడ్డితో కలిసి పాల్గొన్న జుక్కల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇమ్రోజ్,బాన్సువాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్సూర్ పాల్గొన్నారు.జాతీయ నాయకుల ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు జరుగుతున్నాయని వారు తెలిపారు.



# 'సంగెం 'లో అలజడి...!

**సర్వే నంబర్ 32 లో రేగుతున్న వివాదం... భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారని 50 కుటుంబాల ఆందోళన..**

**నవాబుల దగ్గర కొని 48 ఏళ్లుగా భూములను సాగు చేసుకుంటున్న కుమ్మరులు**

**ఎలాగైనా పాగా వేసేందుకు మరో వర్గం ఎత్తులు.. కుమ్మరుల భూమి చుట్టూ ఉన్న ఫెన్సింగ్ ధ్వంసం**

**పోలీస్ స్టేషన్ లో బాధిత కుటుంబాల ఫిర్యాదులు.. ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతున్న సుమారు 50 కుమ్మరి కుటుంబాల సభ్యులు.**



**షాద్ నగర్,క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** కేశంపేట మండలం సంగెం గ్రామంలో ఓ భూ వివాదం అలజడి సృష్టిస్తుంది. సుమారు యాభై ఏళ్లుగా నవాబులు వద్ద సాదా కాగితం ద్వారా కొనుగోలు చేసిన భూములలో ఇంతకాలం వ్యవసాయం చేసుకుంటు బతుకుతున్న రైతులకు ఇప్పుడు కొత్త కష్టాలు వచ్చి పడ్డాయి. బాధిత రైతులు ఏ ఒక్కరో ఇద్దరో కాదు... ఏకంగా 50 కుటుంబాలకు చెందిన సభ్యులు. 1977లో సంగెం గ్రామానికి చెందిన కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన కొందరు గ్రామానికి చెందిన నవాబు దగ్గర సర్వేనెంబర్ 32 లో 36 ఎకరాల భూమిని నుండి సాదా క్రయం ద్వారా కోనుగోలు చేసినట్లు వారి కుటుంబ సభ్యులు చెపుతున్నారు. ఆనాటి నుండి నేటి వరకు కూడా ఆ పొలాలను దున్నుకుంటూ 50 కుటుంబాలకు చెందిన సభ్యులు అంతా జీవనం సాగిస్తున్నారు. ఇందులో భాగంగానే ఇటీవలే తమ భూముల చుట్టూ కడీలు పాతి ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నారు. ఇదిలా ఉండగా 32 సర్వే నెంబర్ లో ఇతరుల నుండి కొంతమేర భూములు కొనుగోలు చేసిన కొంతమంది వ్యక్తులు కుమ్మరుల భూములను అక్కడ నుంచి ప్రయత్నం చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భూమి చుట్టూ రూపాయి రూపాయి పోగు చేసుకొన్న సొమ్ముతో ఫెన్సింగ్ ను ఏర్పాటు చేసుకుంటే భూముల పై కన్నేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి తన అనుచరులతో ఆదివారం ఫెన్సింగ్ పూర్తిగా ధ్వంసం చేయించాడని రైతులు వాపోతున్నారు. ఈ విషయమే ఇప్పటికే కేశంపేట పోలీస్ స్టేషన్లో బాధిత కుటుంబ సభ్యులు సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. 50 కుటుంబాల చెందిన భూములను ఎలాగైనా తమ కబంధాల్లోనికి తీసుకోవాలని రియల్ ఎస్టేట్ వ్యాపారి ప్రయత్నిస్తుండగా.. వారికి అండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన బడా నాయకులు అండగా నిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆ నాయకుల కనుసన్నల్లోనే తమ భూములు ఆక్రమించేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారి ప్రయత్నిస్తున్నాడని, ప్రాణాలైనా వదులుతాం కానీ తమ భూములను వదులుకోమని రైతులు బహిరంగంగానే చెబుతున్నారు. ఒక పథకం ప్రకారం భూములను కొనుగోలు చేస్తూ వస్తున్న సదరు రియల్ వ్యాపారులు కుమ్మరులకు చెందిన 36 ఎకరాల భూమిని ఎలాగైనా దక్కించుకోవాలని చూస్తున్నారని, వీరికి అధికార పార్టీ అండగా నిలవడం ఎంతవరకు సమంజసం అని రైతులు ప్రశ్నిస్తున్నారు. తమకు అన్యాయం జరుగుతుంటే చూసు ఊరుకోబోమని, 50 కుటుంబాలకు చెందిన సభ్యులతో మండల, నియోజకవర్గ, జిల్లా కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని బాధిత కుటుంబాలు హెచ్చరిస్తున్నాయి..



## భుంపల్లి అంబరీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**కామారెడ్డి క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో సోమవారం శ్రీ అంబరీశ్వర స్వామి ఆలయం వద్ద ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రత్యేక పూజలు చేశారు.మాజీ ఎమ్మెల్యే కు ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,మాజీ ఎంపీపీ గైని అనసూయ రమేష్,మాజీ జెడ్పిటిసి పడగల రాజేశ్వరరావు,ఉప సర్పంచ్ పసుల సాయిలు,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు,గడిల దత్తు,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లెపల్లి మహేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేసిన పిట్లం లయన్స్ క్లబ్ సభ్యులు





**పిట్లం క్రైమ్ మిర్రర్:** పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పిట్లం లయన్స్ క్లబ్ సభ్యులు పంపిణీ చేశారు.ఎటువంటి భయాందోలనలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పాఠశాల విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్లం మండల విద్యాధికారి దేవి సింగ్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు కాశిరెడ్డి,జోన్ చైర్మన్ కిషన్,కార్యదర్శి వేణుగోపాల్,కోశాధికారి బాలు,సభ్యులు రాజ్ కుమార్,చంద్ర శేఖర్,ప్రమోద్ టీచర్,ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి,రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పిట్లంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామరెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.పిట్లం మాజీ ఎంపీపీ కవిత విజయ్ ఆధ్వర్యంలో కెకును కట్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నారం వెంకట్ రామ్ రెడ్డి,నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,వాసారి రమేష్,విజయ్,శ్రీనివాస్ రెడ్డి,నర్స గౌడ్,కరీం,నవీన్,మందడి నారాయణరెడ్డి,యాదగిరి,శ్రవణ్,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**అమ్మకు భరోసా ' కార్యక్రమం అకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**తన మార్క్ అడ్మినిస్ట్రేషన్ చూపిస్తున్న యాదాద్రి కలెక్టర్**

**గర్భిణీ స్త్రీల యోగక్షేమాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్**

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** గుండాల మండలంలోని అనంతారం గ్రామంలో సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పర్యటించి 20 నుండి 30 తారీకు మధ్యలో డెలివరీ కి ఉన్న మహిళల ఇంటికి వెళ్లి వారితో మాట్లాడి వారి యొక్క యుగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ లోనే డెలివరీలు కావాలని ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలు చేస్తారని అన్నారు. గర్భిణీ స్త్రీలు మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. హై రిస్క్ ఉన్న గర్భిణీ స్త్రీలకు 108 లో ఆశ వర్కర్ తీసుకువెళ్లి స్థానిక ఏరియా హాస్పిటల్ లో డెలివరీ చేపించాలని అన్నారు. కలెక్టర్ చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్టు ప్రోటీన్ కిట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జల కుమారి, ఎంపీడీవో దేవేందర్ రావు, సిడిపిఓ జోష్ణ, డి ఎం హెచ్ ఓ, డాక్టర్ హైమావతి, ఆశా వర్కర్లు నజ్మా, సరిత, ఏఎన్ఎం రజియా, అంగన్వా టీచర్లు ఉప్పలమ్మ, స్వప్న, పాల్గొన్నారు.



## ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**చౌటుప్పల్ ఫిబ్రవరి 17, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు 71వ జన్మదినోత్సవం పురస్కరించుకొని చౌటుప్పల్ పైలాన్ పార్కులో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి కేసీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, గుండెబోయిన వెంకటేష్ యాదవ్, తాడూరి పరమేష్, ఊడుగు మల్లేష్ గౌడ్, చిన్నం బాలరాజు కురుమ, కొత్త పర్వతాలు యాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, జేజేరెడ్డి, మెట్టు మహేష్ రెడ్డి, సుర్వి మల్లేష్ గౌడ్, అల్మాస్ పేట కృష్ణ, చౌట వేణుగోపాల్ గౌడ్, ఎలువర్తి యాదగిరి, గంగాదేవి రమేష్ బాబు, సమిరెడ్డి జనార్దన్ రెడ్డి, దొడ్డి శ్రీశైలం, కే చలమంద రాజు, శివగొని మహేష్ గౌడ్, మున్నా, ముషీర్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రీమ్ యోగ అండ్ ఫిట్నెస్ సొసైటీ ఆధ్వర్యంలో యోగ పోటీలు



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 17 క్రైమ్ మిర్రర్: మందమర్రి పట్టణం స్థానిక యోగ క్లబ్ లో డ్రీమ్ యోగ అండ్ ఫిట్నెస్ సొసైటీ ఆధ్వర్యంలో యోగ పోటీలను నిర్వహించడం జరుగుతుందని సోమవారం విలేకరుల సమావేశంలో ముల్కల శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఫిబ్రవరి 23వ తేదీన తెలంగాణ యోగ కప్ 2025 పోటీలను నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా నాలుగు అంశాలతో కూడిన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఏజ్ వైస్ కాంపిటీషన్,గ్రాండ్ ఛాంపియన్షిప్,సూర్య నమస్కార పోటీలు,యోగా పుత్రిక పుత్ర అవార్డు (యోగ విన్యాస) పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ పోటీలలో రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 400 మంది పోటీలో పాల్గొనే యోగ అభ్యాసకులు.70 మంది యోగ గురువులు 20 మంది న్యాయ నిర్ణేతలు హాజరవుతున్నారని తెలిపారు.పోటీలో పాల్గొనే వారికి ఒకరోజు ముందు నుండే వసతి,భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.తెలంగాణలో యోగ విద్య ఇంటింటికి వ్యాప్తి చెందాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు సూచించారు.దాతల సహకారంతో ఈ యోగ పురస్కార వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్టు ఆయన తెలియజేశారు.రాష్ట్రంలోని యోగ గురువులు యోగ టీచర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభమై రాత్రి 7 గంటల వరకు ముగుస్తాయన్నారు. రాత్రి ఏడు నుండి ఎనిమిది గంటల వరకు బహుమతి ప్రధానోత్సవం 8 నుండి 9 గంటల వరకు గురుపూజోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మద్ది శంకర్,గంప అనిల్ కుమార్,దామోదర్,శ్రీనివాస్,కుమార్ లయోలా,సాంబయ్య, లక్ష్మణ్, మచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 18-2-2025


# మాదిగల మనోభావాలతో ఆటాడుకుంటున్న ప్రభుత్వాలు

## ఏంఎస్ ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మెక్కా సాయి మాదిగ

## తెలంగాణ రాష్ట్రంలో 32,33,642 గల మాదిగల జనాభా

## జనాభా దామాషా ప్రకారం మాదిగలకు న్యాయంగా 11 శాతం ఎస్సీ రిజర్వేషన్లు కేటాయించాలి

## మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన "లక్ష డప్పులు-వేల గొంతులు"జయప్రదం చేయడానికి సన్నాహకాలు



**బాన్సువాడ క్రైమ్ మిర్రర్:** ఫిబ్రవరి 20వ తేదీ నుండి ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలల్లో ఎంఎస్ ఎఫ్ కమిటీలు ఏర్పాటు చేస్తామని మొక్క సాయి మాదిగ తెలిపారు.మాదిగ విద్యార్థిని,విద్యార్థులు అందరూ సహకరించాలని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో 32,33,642 మంది జనాభా గల మాదిగలకు ప్రభుత్వం నిర్వహించే కుల గణనలో భాగంగా జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లలో 11 శాతం కేటాయించాలని ఏంఎస్ ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మెక్కా సాయి మాదిగ సోమవారం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మాదిగల పట్ల ప్రభుత్వాలు మరియు ఉన్నత వర్గాల నాయకులు అవలంబిస్తున్న తీరును ఖండిస్తూ హక్కుల సాధన కొరకు త్వరలో నిర్వహించబోయే మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన" లక్ష డప్పులు వేల గొంతులు"కార్యక్రమానికి మాదిగ జాతి విద్యావంతులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు,యువకులు,పెద్దలు అందరూ సంకన డప్పులతో అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేసే విధంగా అందరిని సంఘటితంగా,చైతన్య పరచడానికి ఈనెల 20వ తేదీ నుండి బాన్సువాడ నియోజకవర్గంలో గల అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో %మీఖీ% నూతన కమిటీలను వేయడం జరుగుతుందని తెలిపారు.మాదిగ విద్యార్థినీ,విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమానికి సహకరించాలని తెలిపారు.

# కాంట్రాక్ట్ కార్మికుల శ్రమతోనే సింగరేణికి మనుగడ



**మందమర్రి టౌన్ ఫిబ్రవరి 17 క్రైమ్ మిర్రర్:** సివిల్ కాంట్రాక్టు కార్మికులు సిఐటియు పోరాటాలకు చైతన్యవంతులై యూనియన్ లోకి రావడం జరిగిందని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెంపుదల,పని భద్రత కోసం కాంట్రాక్టు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలనీ అన్నారు.కాంట్రాక్టు కార్మికుల శ్రమతోనే సింగరేణికి మనుగడ ఉందనికార్మికులకు కండువాలు కప్పి యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించిన మని తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్న కాంట్రాక్ట్ కార్మికుల బతుకులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కార్మికుల కనీస వేతనాలు,పని భద్రత,హక్కులను కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఉన్న హక్కులను కూడా హరించే పద్ధతిలో చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ ల రూపంలో కార్మికులను పూర్తిగా కార్పొరేట్లకు కట్టు బానిసలు చేసే విధంగా ముందుకు వస్తున్నారు.సింగరేణి మనుగడకు, ఉత్పత్తిలో కీలకపాత్ర వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల బతుకులలో మాత్రం సింగరేణి యాజమాన్యం వెలుగులు నింప లేక పోతుందని అన్నారు. చేసిన అగ్రిమెంట్ అంశాలను అమలు చేయడంలో గాని, వేతనాలు పెంచడంలో గాని పూర్తిగా విఫలమవుతుందని తెలిపారు. కార్మికులు ఈ పరిస్థితులను గమనించి కార్మికులంత ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మంచిర్యాల జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, ప్రజాతంత్ర నాయకులు సంకే రవి, ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు సాంబార్ వెంకటస్వామి, నాయకులు కుమార్, శ్రీనివాస్, కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు శ్రీరాంపూర్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి కాజీపేట రాజేశం,ఎస్ సి కె ఎస్- సి ఐ టి యు మందమరి బ్రాంచ్ అధ్యక్షులు రమేష్,నాయకులు తిరుపతి, చంటి, సివిల్ కార్మికులు వెంకటేష్, హిమామ్, శ్రీనివాస్,శ్రీనివాస్, సందీప్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఫ్లెక్సీలు చించడం అవివేకం

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకుడు కార్తీక్ రెడ్డి

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత వస్తున్నందువల్లే ప్రతిపక్షం పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకుడు కార్తీక్ రెడ్డిలు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బ్యానర్లను ఏర్పాటు చేస్తే తెల్లవారుజామున దొంగల్లా వాటిని చించి వేయడం పట్ల వారు అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేసీఆర్ అంటేనే ప్రస్తుత ప్రభుత్వానికి భయం వేస్తుందని అన్నారు. కేసీఆర్ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని తిరిగి ప్రజలు కోరుకుంటున్న నేపథ్యంలో ఇలాంటి ప్రతిపక్షాలను అణచివేసే ధోరణులు మంచివి కావన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని బ్యానర్లు చింపినంత మాత్రాన కాంగ్రెస్, బిఆర్ఎస్ నుంచి ప్రజలను దూరం చేయలేదని అన్నారు. ఇలాంటి కుట్ర పూరిత చర్యలకు పాల్పడడం బాధాకరమని ఈ మేరకు మైలార్దేవ్పల్లి ఇన్స్పెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎన్ రాము యాదవ్, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్, రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, అరుణ్ ముదిరాజ్, ఈశ్వర్ నేత, సురేష్,భాస్కర్ నేత, కార్తీక్ ముదిరాజ్, మల్లేష్ నేత, అశోక్ కుమార్, రాజు రాయుడు, శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివరామకృష్ణ దేవతామూర్తుల యంత్ర ప్రతిష్ట మహాకుంభాభిషేకం లో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి





**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని కిస్మత్పూర్ లో శ్రీ శివరామకృష్ణ దేవతామూర్తుల యంత్ర ప్రతిష్ట మహా కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భగవంతుడి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లను చేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిశ్వర్లు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి చేతులమీదుగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అందులో భాగంగా తనను భాగస్వామిని చేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు.





# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేటి యువతకు ఆదర్శనీయుడని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అన్నారు. సోమవారం మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డిల ఆదేశాల మేరకు మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలోనీ లక్ష్మీగూడ ప్రాథమిక పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మధ్య కేక్ కట్ చేయించి, పండ్లు, వాటర్ బాటిల్ లను పంపిణీ చేశారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తిరిగి గెలుపొందడం ఖాయమన్నారు. కేసీఆర్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణను సాధించారని గుర్తు చేశారు. పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లారని అన్నారు. దీంతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు రైతులకు, మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు, విద్యార్థులకు ఇలా అందరికీ మేలు చేసిన మహానుభావుడు కేసీఆర్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి తిరిగి మంచి రోజులు రానున్నాయని, కేసీఆర్ నాయకత్వంలో తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. నోముల రాము యాదవ్, రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, ఈశ్వర్ నేత, భాస్కర్ నేత,అశోక్ కుమార్ కురుమ, అరుణ్ ముదిరాజ్, కార్తీక్ ముదిరాజ్, రాజు,రాయుడు, శ్రీకాంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# అంబరీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

**కామారెడ్డి క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో సోమవారం శ్రీ అంబరీశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానం చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ....భూంపల్లి స్టేజి వద్ద నుండి అంబరీశ్వర ఆలయం వరకు బీటీ రోడ్డు నిర్మిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పై మల్లన్న స్వామి దీవెనలు ఉండాలి

## జాతర మహోత్సవాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం

## నీలం మధు ముదిరాజ్

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 17 : లి హత్నూర మండలం పన్యాల గ్రామంలో జరుగుతున్న మల్లికార్జున స్వామి ఉత్సవాలలో నీలం మధు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మల్లన్న స్వామి దీవెనలు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలం పన్యాల గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లతో కలిసి ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ జాతరలు, ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతోపాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, హత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకర్రె కృష్ణ, మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హకీమ్, ఆంజనేయులు, మందీప్, పెద్దగొల్ల మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, జాతర నిర్వాహకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కిస్మత్పూర్ లో దేవతామూర్తుల యంత్ర ప్రతిష్ట మహాకుంభాభిషేక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ లో శ్రీశ్రీశ్రీ సాంగ సపరివార సమేత శ్రీ శివరామకృష్ణ దేవతామూర్తుల యంత్ర ప్రతిష్ట, మహా కుంభాభిషేక విగ్రహ ప్రతిష్టాపన పూజలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. కిస్మత్పూర్ దేవాలయంలో యంత్ర ప్రతిష్ట, మహా కుంభాభిషేక విగ్రహ ప్రతిష్టాపన పూజకు తనను ఆహ్వానించడం సంతోషంగా ఉందని వివరించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, నిఖిల సంగారెడ్డి, ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా సరోత్తమ రెడ్డిని గెలిపించుకుందాం

## భాజపా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుంది

## భాజపా జాతీయ కార్యవర్గ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

## ఘన స్వాగతం పలికిన చౌటుప్పల భాజపా శ్రేణులు





**చౌటుప్పల్ ఫిబ్రవరి 17, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థిగా పులి సరోత్తమ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నల్లగొండ జిల్లాకు వెళ్తున్న బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి చౌటుప్పల్ లో స్థానిక భాజపా నాయకులు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఆయన ఈ సందర్భంగా స్థానిక మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఓటర్లను కలిసి మాట్లాడుతూ... అందరిని అన్ని విధాలుగా ఆదుకునేది భారతీయ జనతా పార్టీ ఒక్కటేనని అన్నారు. ఇప్పటికే ప్రైవేటు కళాశాలలో ఫీజు రియంబర్స్‌మెంట్ రాక ప్రైవేట్ కళాశాలలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. గత పది సంవత్సరాలు ఈ సంవత్సరంతో పోలిస్తే 11 సంవత్సరాలుగా కళాశాలలు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నాయని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో పనిచేసే ఉపాధ్యాయుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాఠశాల, కళాశాలలో ఉపాధ్యాయుల రిటైర్‌మెంట్ కానీ, అపాయింట్‌మెంట్ లేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని ఎద్దేవా చేశారు. మోసపూరిత వాగ్దానాలతో, అమలు గాని హామీలతో అధికారంలోకి రావటమే కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చలేకపోయిందన్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను ఆలోచించకుండా అమలు గాని హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలు నిలదీస్తుంటే స్థానిక ఎన్నికలకు కూడా వెళ్లలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించే స్థితిలో లేవని అన్నారు. ఈ రెండు పార్టీల నాయకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారని అందుకే నేడు ఈ తెలంగాణ కి ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిదీ ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. మొన్న ప్రకటించిన బడ్జెట్ లో మధ్యతరగతి, పేద వర్గాలతో పాటు ఉద్యోగస్తులకు ఎంతో ఊరట కల్పించే విధంగా బడ్జెట్ ఉందని అన్నారు. వార్షిక ఆదాయం 12 లక్షల పైబడి నిర్ణయించినదని తెలిపారు. తద్వారా ప్రతి ఉద్యోగి 50 వేల నుండి రెండు లక్షల వరకు లబ్ధి పొందుతున్నారని అన్నారు. బిజెపి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందని, భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఉత్తములు, అజాతశత్రువు, సౌమ్యులు పులి సరోత్తమ రెడ్డి అని అందరికీ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే వ్యక్తి అని తెలిపారు. కాబట్టి ఎమ్మెల్సీ అభ్యర్థిపులి సరోత్తమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఉపాధ్యాయ సమస్యలతో పాటు, కళాశాలల సమస్యలు కూడా పరిష్కరించుకునే విధంగా అవకాశం ఇవ్వాలని కోరారు. అత్యధికమైన మెజార్టీతో పులి సరోత్తమ రెడ్డిని గెలిపిస్తారని, గెలుస్తారనే నమ్మకంతో ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, చౌటుప్పల్ మండల ఆధ్యక్షులు కైరంకొండ అశోక్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, ఎమ్మెల్సీ కన్వీనర్ లచ్చి రెడ్డి, దుర్గయ్య, చినుకుని మల్లేష్ యాదవ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, మునగాల తిరుపతి రెడ్డి, బాతరాజు సత్యం, పాలకూర్ల జంగయ్య గౌడ్, ఊడగు యాదయ్య గౌడ్, రిక్కల సుధాకర్ రెడ్డి, షాగా చంద్రశేఖర్ రెడ్డి, కట్ట కృష్ణ, కడవేరు పాండు, రాదారి సత్తయ్య, పాండు, ఫక్కీరు శ్రీనివాస్ రెడ్డి, జాల మల్లేష్, ఉష్కాగుల నాగరాజు, బుడ్డా సురేష్, అల్మాస్ పేట గౌతమ్, సోమశేఖర్, తేలుకుంట్ల శ్రీధర్, నల్ల అంజయ్య, సప్పిడి లింగారెడ్డి, మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మహేందర్ రెడ్డి, కళాశాలల అధ్యాపకులు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ లు అందజేత

**చౌటుప్పల్ ఫిబ్రవరి 17, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు అమ్మకు భరోసా కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ కాటంరాజు ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ పురపాలక, మండల కేంద్రంలో ఉన్నత అధికారులు పాల్గొని గర్భిణీ స్త్రీలకు సమతుల్య ఆహార కిట్లను వారి చేతుల మీదుగా అందజేశారు. అధికారులు గర్భిణీ స్త్రీల ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేయించుకోవడం వల్ల ఆర్థిక భారం తగ్గుతుందని, సిజేరియన్ ఆపరేషన్ కూడా నివారించవచ్చునని వారికి తెలియజేశారు. ఈ అమ్మకు భరోసా కార్యక్రమంలో ఆర్డీవో వి శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో ఎస్ హరికృష్ణ, ఎంపీడీవో సందీప్ కుమార్, ఆర్ ఐ సుధాకర్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ యశోద, ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభారాణి, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, సూర్య కళ, సువర్ణ, వైద్యులు సంపత్, నరేష్, సుమ, శివ, అనిత, బాలాజీ, నజరీన్, గీత, సాబేర్, అశ్విని, స్రవంతి, అన్నపూర్ణ, జ్యోతి, రజిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత: సీఐ మన్మథ కుమార్






**చౌటుప్పల్ ఫిబ్రవరి 17, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ గేటు వద్ద విశ్వాసనీయ సమాచారం ప్రకారం సీఐ మన్మథ కుమార్ సిబ్బందితో కలిసి ఉదయం సుమారు 09:45 గంటలకు రాష్ట్ర పోలీసుల ద్వారా కంప్లయింట్ చేసిన పి జంగయ్య, పిసి-5938 వాహనాలు తనిఖీ చేస్తుండగా టిఎస్ 29 టిబి 1849 నంబర్ గల బొలెరో వాహనాన్ని ఆపి దానిని తనిఖీ చేయగా వాహనంలో 9 పశువులను గుర్తించామన్నారు. పశువులను క్రూరంగా తాళ్లతో కట్టివేయబడ్డాయని తెలిపారు. బొలెరో వాహనం డ్రైవర్ కాలె గోపి (24)ని అదుపులోకి తీసుకొని విచారించగా అవి అతని యజమానివి అని తెలిపారు. గుడిబండ గ్రామానికి చెందిన అశోక్ లేలాండ్ లారీలో అక్రమంగా 09 పశువులను హైదరాబాద్‌లోని హనూర్‌వాపురా స్లాట్‌టర్ హౌస్ కి తరలిస్తున్నట్లు తెలిపారు. కాగా పట్టుకున్న ఆవులను గోశాలకు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్ తెలిపారు.



## శివ దీక్ష స్వాములకు అన్న ప్రసాద వితరణ

### మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పందుల రాజేష్ గౌడ్

**చౌటుప్పల్ ఫిబ్రవరి 17, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్న నూతన శివాలయం లో శివ దీక్ష స్వాములకు సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పందుల రాజేష్ గౌడ్ - ఇందుమతి దంపతులు స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా గురు స్వాములు అన్న ప్రసాద వితరణ దాతలను ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో నిండు నూరేన్లు ఉండాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఆది మూలం శంకర్ గురు స్వామి, బండి స్వామి, ముప్పిడి కృష్ణ, కుక్కల నర్సింహా, దేశగోని వెంకన్న, సదానందం, ఆకాష్ కొయ్యడ కృష్ణ, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, ప్రశాంత్, ఉపేందర్ తదితర స్వాములు, పార్టీ సీనియర్ నాయకులు కేతారాజు అచ్చయ్య, రావుల స్వామి, సామకూర యాదయ్య, బత్తుల లింగస్వామి, ఇప్ప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





## మహేశ్వరంలో మహానేత కె సి ఆర్ జన్మదిన వేడుకలు

### జన్మిందిన వేడుకల్లో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు

**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం పట్టణంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి మాహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం మహేశ్వరం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్ అధ్యక్షతన, పి.ఏ.సి.ఎస్ చైర్మన్ మంచే.పాండు యాదవ్,వైస్ చైర్మన్ దేవరంపల్లి.వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రదాత..బంగారు తెలంగాణ నిర్మాత జన హృదయ నేత తెలంగాణ జాతి పిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కార్యక్రమాలలో భాగంగా అంబేద్కర్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి పులమలవేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహేశ్వరం సి ఎచ్ సి ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణంలో మొక్కలు నాటి,రోగులకు పండ్లు పంపిణీ చేశారు..కార్యక్రమంలోబి.ఆర్.యస్ పార్టీ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ బీజేఎల్పీ సమవేశం 19కి వాయిదా

### సిఎం ఎంపికలో బిజెపి మల్లగుల్లాలు



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశం వాయిదా పడింది. సోమవారం జరగాల్సిన బీజేఎల్పీ సమావేశాన్ని అధిష్ఠానం ఫిబ్రవరి 19 వతేదీ మంగళవారానికి వాయిదా వేసింది. దీంతో తదుపరి సిఎం ఎవరన్న విషయం మరింత ఆలస్యం కానుంది. 8ననే ఫలితాలు వచ్చినా సిఎం అభ్యర్థిని ఎంపికచేయడంలో బిజెపి మల్లగుల్లాలు పడుతోంది. సోమవారం ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఎవరనే విషయానికి తెరపడుతుందని అంతా భావించారు. కాగా, ఢిల్లీ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. దీంతో నూతన సీఎంపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ మరో రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి 19న జరిగే సమావేశంలో బీజేఎల్పీ నేతను ఎన్నుకోనున్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. అలాగే కమలం పార్టీ ఎంపీలు సైతం హాజరుకానున్నారు. బీజేఎల్పీ నేత ఎన్నిక తర్వాత ఎమ్మెల్యేలు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలవనున్నారు. ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కోర్డినేటర్లుగా వినోద్ తావ్డే, తరుణ్ చుగ్‌లను బీజేపీ అధిష్ఠానం నియమించింది. మరోవైపు ఫిబ్రవరి 20న ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి తేదీ సైతం ఖరారు చేసింది. కాగా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేసులో పర్వేష్ వర్మ(న్యూ ఢిల్లీ), రేఖా గుప్తా (షాలిమార్ బాగ్), విజేందర్ గుప్తా (రోహిణి), సతీష్ ఉపాధ్యాయ్ (మాల్వియా నగర్), ఆశిష్ సూద్ (జనక్‌పురి), పవన్ శర్మ (ఉత్తమ్ నగర్), అజయ్ మహావార్ (ఘోండా) ఉన్నారు. ఏడాది ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగరవేసిన సంగతి తెలిసిందే. దాదాపు 27 ఏళ్ల తర్వాత కమలం పార్టీ అక్కడ అధికారంలోకి రానుంది.

## కెంటకీ వరదల్లో 8కి చేరిన మృతుల సంఖ్య

### జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ

**న్యూయార్క్, (క్రైమ్ మిర్రర్):** అమెరికాలోని కెంటకీలో వచ్చిన మెరుపు వరదల్లో మృతుల సంఖ్య పెరిగి 8కి చేరింది. అక్కడి ఒబియాన్ నదికి సంరక్షణగా నిర్మించిన కట్ట తెగిపోవడంతో ఒక్కసారిగా సమీప ప్రాంతాలు జలమయం అయ్యాయని ఒబియాన్ కౌంటీ మేయర్ వెల్లడించారు. ఆ ప్రాంతంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. దీంతోపాటు ఆ ప్రాంతంలో విపత్తు సంభవించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దీంతోపాటు ఫెడరల్ సహాయాన్ని కూడా ఆయన కేటాయించారు. జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం వచ్చిన వరద నుంచి వందల మందిని రక్షించినట్లు రాష్ట్ర గవర్నర్ ఆండీ బెషీర్ వెల్లడించారు. ఈ సంఖ్య 1,000 వరకు ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో చాలాచోట్ల రోడ్లు మునిగిపోయాయి. కెంటకీలోని రివర్ మెడికల్ సెంటర్ ప్రాంతానికి కూడా వరద నీరు చొచ్చుకు రావడంతో చాలామంది పేషెంట్లను ఇతర ప్రాంతాలకు తరలించారు. 39,000 ఇళ్లల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. బలమైన గాలులు వీస్తుండటంతో మరిన్ని ప్రాంతాల్లో కరెంటు నిలిచిపోవచ్చని భావిస్తున్నారు. ఇక అమెరికా ఉత్తర ప్రాంతంలో ప్రాణాలు తోడేసేంత చలి ఉంది. జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ అయ్యాయి. అట్లాంటాలో చెట్టు విరిగి ఇంటిపై పడటంతో ఒక వ్యక్తి మరణించారు. ఆర్కిటిక్ నుంచి వీస్తున్న చలిగాలుల కారణంగా నార్త్, సౌత్ డకోటా, మిన్నెసోటలోని కొన్నిచోట్ల -45.6 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు ఉష్ణోగ్రత పడిపోయింది.

## అప్పుల బాధ్యతో నలుగురి ఆత్మహత్య

### కర్ణాటక మైసూరులో ఘటన

**బెంగళూరు, (క్రైమ్ మిర్రర్):** అప్పుల బాధ తట్టుకోలేక ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య చేసుకున్న ఘటన కర్నాటకలోని మైసూరులో జరిగింది. విశ్వేశ్వరయ్య నగర్‌లో నివసిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. అప్పుల వారి ఒత్తిడి భరించలేకే ఓ కుటుంబం బలవంతంగా ప్రాణాలు తీసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతులను మైసూర్‌కు చెందిన వ్యాపారి చేతన్ (45), అతని భార్య రూపాలి (43), కుమారుడు కుశాల్ (15), చేతన్ తల్లి ప్రియంవద (65) గా గుర్తించారు. భార్య, కుమారుడు, తల్లికి విషమిచ్చి చంపిన అనంతరం చేతన్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆత్మహత్యకు ముందు చేతన్ అమెరికాలో ఉన్న అతడి సోదరుడికి కాల్ చేసి, తాము కొంతకాలంగా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని.. అప్పుల వారినుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక కుటుంబంతో సహా ప్రాణాలు తీసుకుంటున్నట్లు చెప్పి ఫోన్ కట్ చేశాడు. అతడి సోదరుడు తిరిగి చాలాసార్లు

ఫోన్ చేసినా ఎలాంటి స్పందన లేకపోవడంతో స్థానికంగా ఉన్న బంధువులకు విషయం చెప్పాడు. వెంటనే వారు మైసూర్‌లో చేతన్ కుటుంబం నివసిస్తున్న సంకల్ప్ సెరీన్ అపార్ట్‌మెంట్‌కు చేరుకున్నారు. అయితే అప్పటికే అపార్ట్‌మెంట్‌లోని తమ ఎ÷-లాట్‌లో చేతన్ ఉరివేసుకుని కనిపించగా, అతడి భార్య, కుమారుడు విగతజీవులుగా పడిఉన్నారు. పక్కనే ఉన్న మరో అపార్ట్‌మెంట్‌లోని ఎ÷-లాట్‌లో అతడి తల్లి మృతదేహం కనిపించింది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని స్థానికులను విచారించారు. ఈ కుటుంబం గత పదేళ్లుగా అపార్ట్‌మెంట్‌లో నివసిస్తోందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్లు ఎప్పుడూ కనిపించలేదని వారు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఎపిలో ఆందోళనకరంగా జీబీఎస్ కేసులు

### వివిధ జిల్లాల్లో 17 జీబీఎస్ కేసులు నమోదు

### ప్రమాదం లేదంటున్న మంత్రులు

**అమరావతి (క్రైమ్ మిర్రర్):** ఏపీలో గులియన్-బారీ సిండ్రోమ్ జీబీఎస్ కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే ఇద్దరు మృతి చెందగా ఇప్పటికే 59 కేసులు నమోదు అయ్యాయి. ఇంకా కొన్ని చోట్ల కేసులు పెరుగుతున్నాయి. ఆరు జిల్లాల్లో జీబీఎస్ కేసులు నమోదయినట్టు అధికారులు గుర్తించారు. జిబిఎస్ కేసులతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఆస్పత్రుల్లో మందులను అందుబాటులో ఉంచింది. ఎలాంటి ప్రమాదం లేదని మంత్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ప్రకటించారు. ఇంట్రా వీనస్ ఇమ్యూనో గ్లోబిన్ ఇంజెక్షన్ చేయించుకోవాలని వైద్యారోగ్యశాఖ సూచిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల వ్యాక్సీన్లను అందుబాటులో ఉంచినట్టు వైద్యారోగ్యశాఖ తెలిపింది. ఎన్టీఆర్ వైద్య సేవకింద ఉచిత చికిత్సను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. జీబీఎస్ బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యారోగ్యశాఖ ప్రకటించింది. ఈ ఇంజెక్షన్లను తీసుకోకుండానే 80 శాతం మంది రికవరీ అయ్యారని వెల్లడించింది. జీబీఎస్ కేసులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ వ్యాధితో ఏపీలో ఇప్పటివరకూ ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు గుంటూరు జిల్లాను జీబీఎస్ బెంబేలెత్తిస్తోంది. ఈ వ్యాధితో గుంటూరు జీజీహెచ్‌లో కమలమ్మ అనే వృద్ధురాలు ఆదివారం నాడు మృతిచెందింది. కాగా, జీజీహెచ్‌లో కొత్తగా మరో 8 కేసులు నమోదు కావడం తీవ్ర కలకలం రేపుతోంది. వీరిలో ఆశీర్వాదం అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బాధితుడికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాధితుల్లో ఇద్దరు కోలుకుని ఇంటికి వెళ్లిపోగా.. మరో నలుగురు సాధారణ వార్డుల్లో చికిత్సపొందుతున్నట్లు వైద్యులు తెలిపారు. కాగా, ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అలసందలపల్లి గ్రామానికి చెందిన కమలమ్మ(50) జీబీఎస్ బారినపడ్డారు. ఈనెల 2న రాత్రి తీవ్ర కండరాల నొప్పితో బాధపడుతున్న ఆమెను కుటుంబసభ్యులు గిద్దలూరు ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఈనెల 3న గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు కమలమ్మకు జీబీఎస్ పాజిటివ్‌గా నిర్ధారించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో వృద్ధురాలు ఆదివారం నాడు ప్రాణాలు కోల్పోయారు.

# కుంభమేళాలో మంత్రి లోకేశ దంపతుల పుణ్యస్నానాలు

## తర్పణాలు వదిలి, వస్త్రాలు దానం చేసిన లోకేశ్

**ప్రయాగరాజ్, (క్రైమ్ మిర్రర్):** కుంభమేళాలో మంత్రి లోకేశ్ దంపతుల పుణ్యస్నానాలు చేశారు. తర్పణాలు వదిలి, వస్త్రాలు దానం చేసారు. కుంభమేళా ముగింపు దశకు వస్తున్న క్రమంలో వీరు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుని వేకువ జామునే స్నానాలు ఆచరించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో కోట్లాది మంది భక్తులు పాల్గొన్నారు. త్రివేణి సంగమంలో కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రధాని మోదీ నుంచి వీఐపీలు, ప్రముఖులు, సామాన్య ప్రజలు ఇలా ఎంతో మంది పుణ్యస్నానాలు చేశారు. తాజాగా ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు కూడా మహాకుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు. ఆపై పితృదేవతలను స్మరించుకుంటూ బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేష్ దంపతులు మమేకమయ్యారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు.. ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుంది. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకం. కుంభమేళాలో స్నానాలు, పూజాధికాల అనంతరం లోకేష్ దంపతులు కాశీ విశ్వేశ్వరుని ఆలయాన్ని సందర్శించేందుకు వారణాసి వెళ్లారు. కాగా.. జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఫిబ్రవరి 26న ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే మహాకుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివెళ్తున్నారు. కోట్లలో భక్తులు త్రివేణీ సంగమంలో స్నాణాలు ఆచరిస్తున్నారు. మహాకుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి గత శుక్రవారం వరకు త్రివేణి సంగమంలో స్నానమాచరించిన భక్తుల వివరాలను యూపీ ప్రభుత్వం ప్రకటించింది. రికార్డు స్థాయిలో ఏకంగా 50 కోట్ల మంది భక్తులు స్నానమాచరించారని ఇది చరిత్రలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక తీర్థయాత్రగా యూపీ సర్కార్ పేర్కొంది.



## రాజకీయ కక్షతోనే కేసులు బనాయించారు

### బెయిల్ పిటిషన్ దాఖలుచేసిన వంశీ



**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తరపున ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్‌తో పాటుగా వంశీ మెడికల్ రిపోర్టులతో మరో పిటిషన్ కూడా ఇచ్చారు. ఆరోగ్య పరిస్థితుల రీత్యా ప్రత్యేక వైద్య వసతులు, ఇంటి నుంచే ఆహారం అందించే సదుపాయం కల్పించాలని కోరారు. మరోవైపు.. ఇప్పటికే వంశీని కస్టడీకి కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తన బెయిల్ పిటిషన్‌లో వంశీ కీలక అంశాలను వెల్లడించారు. బెయిల్ పిటిషన్‌లో భాగంగా వంశీ..'తనపై రాజకీయ, వ్యక్తిగత కక్షతో కేసులు నమోదు చేశారు. సత్య వర్ధన్‌ను తాను కిడ్నాప్ చేశాననేది అక్రమంగా పెట్టిన కేసు. తన తల్లితో కలిసి ఆటోలో కోర్టుకి వచ్చినట్టు సత్య వర్ధన్ కోర్టుకు తెలిపాడు. గతంలో కోర్టుకు హాజరు కావాలని పలుమార్లు నోటీసులు కోర్టు ఇస్తే సత్య వర్ధన్ వచ్చారు. కేసుతో తనకు సంబంధం లేదని తనను ఎవరూ తిట్టలేదని పోలీసులకు కూడా గతంలోనే సత్య వర్ధన్ స్టేట్ మెంట్ ఇచ్చారు. అదే విషయాన్ని మళ్లీ కోర్టుకు సత్య వర్ధన్ తెలిపారు తప్ప నా ప్రమేయం లేదు' అని తెలిపారు. ఇక, మెడికల్ గ్రౌండ్స్‌లో బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. తనకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని మరో పిటిషన్ దాఖలు చేశారు. వెన్నుపూస నొప్పి కారణంగా జైలులో తనకు బెడ్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాలని, ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే జైలు అధికారులతో తనకు వెన్నుపూస నొప్పి ఉందని మంచం కావాలని జైలు అధికారులను కోరారు. జైలు అధికారులు కోర్టులో పిటిషన్ వేసుకోవాలని సూచించడంతో వంశీ పిటిషన్ దాఖలు చేశారు.

## అంగన్వాడీల జీతాలు పెంచాల్సిందే

### బడ్జెట్ కేటాయింపులు చేయండి

### అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ డిమాండ్

**విశాఖపట్టణం, (క్రైమ్ మిర్రర్):** అంగన్వాడీల జీతాలు పెంపుదల చేస్తూ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సుబ్బారావమ్మ డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్, ఆయాలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జివిఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ముందుగా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019 సంవత్సరం నుండి అంగన్వాడీలుకి వేతనాలు పెంచలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు అంగన్వాడీ 42 రోజులపాటు సమ్మె చేయటంతో, ప్రభుత్వం దిగివచ్చి తమ యూనియన్ తో ఒప్పందం చేసుకుందన్నారు. ఒప్పందం ప్రకారం 2024 జూలై నెల నుంచి వేతనాలు పెంచాల్సి ఉందని చెప్పారు. అయితే ఆనాటి నుంచి ఈనాటి వరకు ఒప్పందం అమలు కాలేదని, వేతనాలు పెంపు చేయలేదని ఆరోపించారు. ఒప్పందం ప్రకారం వేతనాల పెంచాలన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు గ్రాడ్యుటి అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అది కూడా అమలకు నోచుకోలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్స్ గా మారుస్తూ జిఓ ఇవ్వాలన్నారు.



## శ్రీవారి అన్నప్రసాద ట్రస్టుకు విరాళం

### స్వామి దర్శనం కోసం వచ్చిన మహా సిఎం

**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** తిరుమలలో శ్రీవారికి ఇద్దరు భక్తులు విరాళం అందజేశారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన వెంకటరమణ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10 లక్షలు, తిరుపతికి చెందిన సాధు పృథ్వీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10 లక్షలు సోమవారం విరాళంగా అందజేశారు. దాతలు సంబంధిత డీడీలను అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి తిరుమల అదనపు ఈవో క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఇదిలావుంటే తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మూడు కంపార్టుమెంట్లలో వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. ఆదివారం స్వామివారిని 79,705 మంది భక్తులు దర్శించుకోగా 24,836 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.

## ఉమ్మడిగా కృషి చేస్తేనే గెలుపు

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలి

### కూటమి నేతలకు చంద్రబాబు సూచనలు



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లలో ఉమ్మడిగా నాయకులు పనిచేయాలని సిం చంద్బాబు కూటమి నేతలకు సూచించారు. దీనికి ఎక్కువ సమయం లేదని, మూడు పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రతి ఎన్నికా పరీక్ష లాంటిదేనని కూటమి అభ్యర్థులు గెలిచి తీరాలన్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో చంద్రబాబు ఆదివారం టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టెలిగ్రాం బాట్‌లో క్యాంపెయినింగ్ వివరాలు నమోదు చేయని వారి పేర్లు చదివి వినిపించారు. వివరాల్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. 'ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు రోజూ పనిచేస్తున్నాం. వ్యవస్థల్ని గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమం ప్రారంభించాం. బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రూ.ఏడు లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. నైపుణ్యాభివృద్ధికి స్కిల్ సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిల్ని చెల్లిస్తున్నాం. వీటన్నింటినీ ప్రజలకు తెలియజేయండి. సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన దానికంటే ఎక్కువ మెజారిటీ రావాలి' అని చంద్రబాబు అన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి..!

## టిడబ్ల్యూజేఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీ సమావేశం..!

## ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి...!

## ప్రభుత్వం హెల్త్ కార్డులు..మహిళ జర్నలిస్టులకు రవాణా సౌకర్యం కల్పించాలి...!

## ప్రభుత్వాని డిమాండ్ చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య..!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య అన్నారు.సోమవారం వికారాబాద్ అనంతగిరి ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో వికారాబాద్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎం.రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న సంఘం టిడబ్ల్యూజెఎఫ్ సంఘం మాత్రమేనని,సంఘ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని %ఖ%కోరారు.మంత్రులను, అధికారులను కలిసి జర్నలిస్టుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నామని చెప్పారు.రైల్వే పాసుల పునరుద్ధించాలని రైల్వే నిలయం ముందు ధర్నా చేశామని, అందరికీ ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు పలుమార్లు మంత్రులకు మెమోరండాలు ఇచ్చామన్నారు.హెల్త్ కార్డుల కోసం కృషి చేస్తున్నామని చెప్పారు.సమస్య పరిష్కరించే విధంగా నాయకులు కృషి చేస్తేనే మనపై నమ్మకం ఏర్పడి సంఘ అభివృద్ధి కోసం అందరు వస్తారన్నారు.అందరి శ్రేయస్సు కోరుకున్న వారే నాయకత్వ స్థానంలో ఉంటారని చెప్పారు.సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని జిల్లా నాయకత్వానికి ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి షఫీ,కమిటీ సభ్యులు బి. సంజీవ్,వెంకట్ రామ్ రెడ్డి,బాలరాజు,జర్నలిస్టులు మాణిక్యం,అరుణ్,కుమార్,జగన్,తదితరులు పాల్గొన్నారు.









# ప్రేమావతీపేట్ నుంచి అగ్రికల్చర్ యూనివర్సిటీకి వెళ్లేందుకు దారిని వదిలిపెట్టిన అధికారులు

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమావతి పేట నుంచి అగ్రికల్చర్ యూనివర్సిటీకి వెళ్లే దారినీ మూసి వేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో యూనివర్సిటీ వీసీతో చర్చించి సమస్య పరిష్కారానికి పూనుకున్నారు. అందులో భాగంగా 6 ఫీట్ల రోడ్డును యూనివర్సిటీకి వెళ్లడానికి వదలాలని గేటు కూడా ఏర్పాటు చేయాలని యూనివర్సిటీ వీసీని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. మూసివేసిన రోడ్డు తెరవడానికి అధికారులు అనుమతించారు. దీంతో ప్రేమావతి వాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లేష్, సూర్య, రాజ్ కుమార్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేటి యువతకు ఆదర్శనీయుడని మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం అభివృద్ధికి కాంక్షించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. సోమవారం మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ జన్మదిన పురస్కరించుకొని మణికొండలోని పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 10 లో గల శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. పైప్ లైన్ రోడ్ లో ఉన్న రేణుక ఎల్లమ్మ గుడి దగ్గర టపాసులను కాల్చారు. కేక్ కట్ చేసి మిఠాయిలతో కూడిన అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాల పార్టీ నాయకులతో కలిసి సంబరాలను జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాబోయే సాధారణ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబ గళ్ళ ధనరాజ్, గుట్ట మీది నరేందర్, మహిళా అధ్యక్షురాలు పీ రూపా రెడ్డి, ఏ లక్ష్మణరావు, ఉపేందర్ నాథ్ రెడ్డి, గోరుకంటి విటల్, ఏర్పుల శ్రీకాంత్, ఎస్ శ్రీకాంత్, బి బాబు, రాఘవేందర్, మల్యాద్రి నాయుడు, రాజేంద్రప్రసాద్, రామసుబ్బారెడ్డి, భానుచందర్, షేక్ ఆరిఫ్, సందీప్, దిలీప్, వై కిరణ్, శ్రీ బాబు, సుమ నళిని, బొడ్డు శ్రీధర్, మహేష్, రాజు, రమేష్, మంజు, రవి సాగర్, రేఖా, సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్లో సేవా భారతి ఆధ్వర్యంలో కిషోరీ వికాస్ యోజన




**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్దేవ్పల్లి డివిజన్లో సేవా భారతి ఆధ్వర్యంలో కిషోరీ వికాస్ యోజన పేరిట 30 కేంద్రాలు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నాయి. అందులో భాగంగా 9 మంది పర్యవేక్షకుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యా బోధనను అందించేందుకు ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు ఈ కేంద్రాలు సేవలందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సేవా భారతి ప్రతినిధులు మాట్లాడుతూ.. మహిళ విద్య సమాజాభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. విద్య ప్రాధాన్యతను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు విద్యావంతులైతే ఒక కుటుంబమే కాదు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కిషోరి వికాస్ యోజన ప్రధానంగా చదువు, సంస్కారం, స్వావలంబన, వృత్తి, విద్యా వంటి అంశాలపై దృష్టి సారించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు.





# తమ్మరలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నాయకులు, కార్యకర్తలు

**కోదాడ ఫిబ్రవరి 17 క్రైమ్ మిర్రర్ :** కోదాడ . తమ్మర బండ పాలెం 2.4 వార్డుల బి.ఆర్.ఎస్ పార్టీ , తెలంగాణ రాష్ట్ర సాధకులు, తొలి ముఖ్యమంత్రివర్యులు కేసిఆర్ గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెండో. నాలుగు వార్డు లో కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు పరస్పరం తినిపించుకున్నారు. లాంగ్ లీవ్ కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు.

కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా . కేసిఆర్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు తరలివచ్చారు. మొదట మొక్కలను నాటారు. అనంతరం పార్టీ కుటుంబ సభ్యులతో కేక్ కటింగ్ చేశారు, లాంగ్ లీవ్ కెసిఆర్ అంటూ నినాదాలు చేస్తూ.. కెసిఆర్ గారికి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. . ఈ కార్యక్రమంలో చిన్నం జాన్ బాబు, గుండె రాజేష్, పెదపంగు బాబు, చిన్న కన్నయ్య, వంగూరి జాను, కొంగల చిలకయ్య, చిన్నం వెంకటేష్ ,సిద్దిల కార్తీక్, కురుమూర్తి నవీన్, చింత చిన్నబాబు, సిద్ధల మధు, బల్గూరి వెంకటేష్, తదితర పార్టీ సభ్యులు పాల్గొన్నారు





# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ :** మిర్యాలగూడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో సోమవారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్ను కట్ చేసి, పార్టీ శ్రేణులకు స్వయంగా భాస్కర్ రావు తినిపించి, కేసీఆర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ..మాజీ సీఎం కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను అని అన్నారు. అనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వృక్షార్చనలో భాగంగా మూడు మొక్కలు నాటారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, చింతారెడ్డి శ్రీనివాస రెడ్డి, ఉద్యమ నాయకులు యడవెల్లి శ్రీనివాసరెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, జొన్నలగడ్డ రంగారెడ్డి, మక్దూమ్ పాషా, ఇలియాస్ ఖాన్, పాలుట్ల బాబయ్య, చౌగాని బిక్షం గౌడ్, రఘుమా రెడ్డి, సాధినేని శ్రీనివాసరావు, షహనాజ్ బేగం, భీమ్లా నాయక్, పెండ్యాల పద్మ, కోదాటి రమ, చిత్రము ఉమా, మాజీద్, పద్మశెట్టి కోటేశ్వరరావు, జిడిఆర్ జానీ, నల్లగంతుల నాగభూషణం, చందు, ఐల వెంకన్న, పట్టాభి, పందిరి వేణు, పూనాటి లక్ష్మీనారాయణ, గుడిసె దుర్గ ప్రసాద్, బారెడ్డి అశోక్ రెడ్డి, జేరిపోతుల రాములు గౌడ్, పేరాల కృపాకర్ రావు, చిన్నం రమేష్ బాబు, ఎండి షోయబ్, అంజి, దయదా వెంకటేష్, వరకాల సురేష్, ఏడుకొండలు, జానకి రెడ్డి, గంగుల బిక్షం, పరమేష్, నందకిషోర్, జన్నపాల కిరణ్, మన్నెం శ్రీనివాసరెడ్డి, రాందాస్, ధనావత్ వెంకటేశ్వర్లు, శ్రీను నాయక్, కొరియా తండా, మాలావత్ రవీందర్ నాయక్, నల్ల సామేలు, వేణుగోపాల్, ఎలుగుబెల్లి నాగరాజు, నేరెళ్ల శివ, కొర్రపిడత లింగారాజు, నాగవెల్లి యాదగిరి, రాబర్ట్, అంజన్ రాజు, చలికంటి యాదగిరి, పాలారపు సత్యనారాయణ, కుర్ర శ్రీను నాయక్, బంటు నాగయ్య, లింగంపల్లి చిరంజీవి, రవి, ఎస్డి, శివ, గోవింద్ రెడ్డి, ఈశ్వర చారి, దినేష్, గౌతమ్, మాచర్ల అంజయ్య, అన్నపర్తి గంగాధర్, మిర్యాల మధుసూదన్, ఎర్ర శ్రీను, ధనమ్మ, హరిబాబు, వాజిద్, వింజం శ్రీధర్, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, గంధం సైదులు, గంగుల బిక్షం, ఐలేని రామకృష్ణ, జక్కా నాగేశ్వరరావు, షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.